

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

రూ. 5 లక్షల పరిహారంలో సగం కమీషన్ గా ఇవ్వలేదని తొక్కిపట్టిన చెక్కును బాధిత కుటుంబానికి ఎప్పుడిస్తారు మంత్రి అంబటి గారూ? ఆ చెక్ ఇప్పుడు ఎక్కడ వుంది? నా సభకు బాధితులు రాకుండా తురక గంగమ్మ, పర్లయ్య కుటుంబాన్ని పోలీసులతో ఎందుకు నిర్బంధించారు? నా సెల్ఫీ ఛాలెంజ్ కు సమాధానం చెప్పగలరా?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం పోరాడుతాం

## శత జయంతి సభలో చంద్రబాబు వెల్లడి

**ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రతిజ్ఞ చేయాలి**
**తీర్మానం చేసి ఢిల్లీ పంపుతాం**
**తెలుగుజాతి ఆత్మగౌరవం కోసమే ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం**
**రజనీకాంత్ ను ఆదర్శంగా తీసుకోవాలి**
**సినీ, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ రాణిస్తున్నారు**



ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి. అందుకోసం ప్రతిజ్ఞ చేయాలి. అందుకోసం తెలుగుజాతి పోరాడాలి. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేసి ఢిల్లీ పంపుతాం. అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలో భాగంగా విజయవాడ లో శుక్రవారం రాత్రి జరిగిన పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు ప్రసంగించారు. తెలుగు చరిత్ర ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో వుండే వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరు ను పర్యాటక కేంద్రంగా మారుస్తామని వెల్లడించారు. ఎన్టీఆర్ పేరుతో మెమోరియల్ కోసం కార్యాచరణ రూపొందించనున్నట్లు చంద్రబాబు చెప్పారు. అభివృద్ధి,

V లో

## చంద్రబాబు గెలిస్తే ఎపి నంబర్ 1

### రజనీకాంత్

2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గెలుపొందితే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ అవుతుంది అని సూపర్ స్టార్ రజనీకాంత్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి విజయవాడలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో రజనీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ రాజకీయం

V లో

# జగన్ ఒక హాలిడే సిఎం.. అందుకే అన్నీ హాలిడేలు

## నారా లోకేష్ ధ్వజం



**ఆర్‌బికె సెంటర్లు ఒక బోగస్**
**టిడిపి అధికారంలోకి వచ్చాక ఆదోనిలో మిర్చియార్డు**
**రాయలసీమలో మామిడి రీసెర్చి సెంటర్ ఏర్పాటు చేస్తాం**
**ఎల్ఎల్ సి ఆధునీకరణ, ఆర్‌డిఎస్ కుడికాల్వ పనులు పూర్తిచేస్తాం**
**రైతులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్**

జగన్ ఒక హాలిడే సిఎం, ఈ ముఖ్యమంత్రి హయాంలో క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, ఆక్వా హాలిడే, అన్నీ హాలిడేలేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం మాచాపురంలో రైతులతో ముఖాముఖి సమావేశంలో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి హయాంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేసాం. జగన్ పాలనలో కనీసం టిడిపి హయాంలో ఖర్చు చేసిన 10 శాతం కూడా ఖర్చు చేయలేదు. మోటర్లకు మీటర్లు పేరుతో రాయలసీమ రైతుల మెడకు ఉరి తాడు బిగిస్తున్నాడు జగన్. ఖచ్చితంగా కరెంట్ బిల్లు కూడా వసూలు చేస్తాడు. సంతకాలు చేస్తే మీరు బిల్లు కట్టాల్సిందే. మీటర్లు పెడితే పగలగొట్టండి. టిడిపి మీకు

III లో

## విద్యార్థులూ.. ఒక్కక్షణం

నారా లోకేష్ 2 లో

## అడ్డం తిరిగిన గొడ్డలి వేటు కథ

ఎన్‌బి సుధాకరరెడ్డి 9 లో



మన మొహానికి ఏం చదువుంటే ఏమి? ఇపుడీ తలకాయనొప్పి మనకి అవసరమా?

# ప్రతి కుటుంబంతో నేరుగా మాట్లాడేలా 'కృత్రిమ మేధ'

## పేదరిక నిర్మూలలో భాగంగా చంద్రబాబు యోచన



**ప్రతి దళిత కుటుంబం ఇంటి తలుపు తట్టాలి.**
**జగన్ దళిత ద్రోహంపై తెలియచెప్పాలి**
**టిడిపి పై భరోసా కల్పించాలి**
**ఎస్సీల కోసం ప్రత్యేకంగా ఒక్క బటన్ అయినా నొక్కాడా?**
**దళితనేతల సమావేశంలో చంద్రబాబు**

ఎవరూ ఆచరణలో చేయనిదాన్ని అమలుచేసి పేదరిక నిర్మూలన చేయాలి. ప్రతికుటుంబంతో నేరుగా మాట్లాడేలా ఒక నూతన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విధానానికి శ్రీకారం చుట్టబోతున్నాం" అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన దళిత నేతల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భం గా చంద్రబాబు మాట్లాడుతూ మనం దళితులకు ఒకప్పుడు ఏంచేశాము. ఇప్పుడున్నవారు ఏంచేస్తున్నారు. మనం భవిష్యత్ లో ఏంచేయబోతున్నామో దళితవాడల్లో ప్రతి దళిత కుటుంబం ఇంటి తలుపు తట్టండి. ప్రతి దళితుడి గుండెల్లో జగన్ దళితద్రోహి అని నాటుకునేలా చేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పటివరకు జరిగిన దారుణాలు మచ్చుకు మాత్రమే. భవిష్యత్ లో ఇంకా హృదయ విదారకమైనవి చూడాల్సి వస్తుందన్నారు. ఇప్పటివరకు చేసింది ఒకెత్తు. ఇకముందు చేయాల్సింది ఎంతోఉంది. సమాజానికి మనం న్యాయం చేయాలంటే, ప్రజల్ని మనవైపుచూసేలా, వారు మనపట్ల ఆకర్షితులు అయ్యేలా చూడాల్సింది మీరే. తప్పులు చెప్పడంకాదు. ఇప్పుడున్నవారు

II లో

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలో లోకేష్‌కు అపూర్వస్వాగతం



రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 83వరోజు (శుక్రవారం) ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రవేశించింది. ఎమ్మిగనూరు ఇన్ చార్జి బివి జయనాగేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు ఇబ్రహీంపురం శివార్లలో ఘనస్వాగతం పలికారు. భారీగజమాలలు, మేళతాళాలతో యువనేతను స్వాగతించారు. దారిపొడవున యువనేతపై పూలవర్షం కురిపించి



బాణాసంచా మోతలతో హోరెత్తించారు. అడుగడుగునా యువనేతకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం హోరువర్షంలోనూ యువనేత పాదయాత్ర కొనసాగించారు. పాదయాత్ర ఎమ్మిగనూరు నియోజకర్గం మాచాపురం శివార్లకు చేరుకోగానే కుండపోత వర్షం కురిసింది. గొడుగును



సైతం తిరస్కరించి వర్షంలోనే యువనేత యాత్రను కొనసాగించారు. కొద్దిసేపు ఆగాలన్న నాయకుల విజ్ఞప్తిని తిరస్కరించారు. దాంతో నాయకులు, కార్యకర్తలు వర్షంలోనే యువనేతను అనుసరించారు. లోకేష్ తోపాటు తడిసి ముద్దయిన యువగళం బృందాలు,



వాలంటీర్లు, అభిమానులు తడిసి ముద్దయ్యారు. వర్షం కురుస్తున్నా లోకేష్ ని చూసేందుకు మాచాపురం గ్రామంలో భారీగా ప్రజలు రోడ్లపైకి వచ్చారు. మండల కేంద్రం నందవరంలో భారీగా ప్రజలు రోడ్లపైకి వచ్చి



యువనేతను స్వాగతించారు. లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు, చిన్నపిల్లలు రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేష్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజన విరామానికి ముందు ఇబ్రహీంపురం శివార్లలో అకాలవర్షాల కారణంగా తడిచిపోయిన మిర్చి కల్లాలను పరిశీలించిన యువనేత అక్కడి రైతుల కష్టాలు తెలుసుకున్నారు. తర్వాత రైతు కూలీలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మాచాపురంలో రైతులతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. సాయంత్రం నందవరం రైతులు, దళితులు యువనేతను కలిసి తమ సమస్యలను తెలియజేశారు. మండువేసవిలో సైతం దారిపొడవునా జనం యువనేతకు వేచిచూసి తమ బాధలు చెప్పకున్నారు. అనంతరం యువగళం పాదయాత్ర నందవరం శివారులోని విడిది కేంద్రానికి చేరుకుంది. 83వరోజు యువనేత లోకేష్ 14.2 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు 1073.9 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేశారు.

**పొలంసాకుతో పెన్షన్ తీసేశారు!**

-సరస్వతి, ఇబ్రహీంపురం కొట్టాల.

నా కొడుకు రామాంజనేయులుకు చిన్నప్పటి నుంచి రెండుకాళ్లు, చేతులు పనిచేయవు. రూ.200 పెన్షన్ అప్పటినుంచి నాలుగునెలల క్రితం వరకు వికలాంగుల పెన్షన్ వచ్చేది. తండ్రి పేరుమీద పొలం ఉందని పెన్షన్ తీసేశారు. నా కొడుకు కనీసం అన్నం తినాలన్న మేం సాయం చేయాలి. అటువంటి వాడికి అన్యాయంగా పెన్షన్ తీసేశారు. వాలంటీర్ ను అడిగితే పొంతనలేని సమాధానం చెబుతున్నాడు.

**యువగళంలో "విషనాగు"లకు విరుగుడు మందు!**

మంత్రాలయం నియోజకవర్గం గుడికంబాల రీచ్ నుంచి రాష్ట్రేతర ప్రాంతాలకు తరలివెళ్తున్న ఇసుక లారీ విషనాగు ఇసుక దోపిడీకి ప్రత్యక్ష సాక్షి అని యువనేత నారా లోకేష్ వ్యాఖ్యనించారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అలియాస్ విషనాగు అవినీతి ఆనవాళ్లు పాదయాత్రలో అడుగడుగునా కన్పిస్తున్నాయి. అడ్డగోలుగా దోచుకొని అడ్డొచ్చిన వారిపై ఎదురుదాడి చేయండని వైసిపి బూతుల స్కూలు ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో ట్రైనింగ్ ఇచ్చి పంపాడు కాబోలు. నేను సాక్ష్యాధారాలతో బయటపెడుతున్న అక్రమాలపై సమాధానం చెప్పలేని వైసిపి సైకోలు నాపై వ్యక్తిగత

విమర్శలకు దిగడం దిగజారుడు తనానికి నిదర్శనం కాదా?! విషనాగులకు విరుగుడు మందు విచ్చలవిడి దోపిడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడమే. ఆ మందే యువగళంలో ప్రజలు నాకిచ్చిన వరమని లోకేష్ పేర్కొన్నారు.



**ఆ స్టిక్కర్లు మీ మొఖాలకు వేసుకోండి జగన్ రెడ్డీ?!**

సీమప్రజలకు గుక్కెడు నీళ్లివ్వడం చేతగాని జగన్ రెడ్డి గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకాలకు మాత్రం సిగ్గులేకుండా స్టిక్కర్లు, రంగులు వేసుకుంటున్నాడని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇబ్రహీంపురంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద గత ప్రభుత్వం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటుచేసింది. ఈ పథకానికి నీరు అందించడం చేతగాక పాడుబెట్టిన వైసిపి నేతలు జలగన్న స్టిక్కర్ మాత్రం వేసుకున్నారు. ఎవరికో పుట్టిన బిడ్డలను తమ బిడ్డలని చెప్పుకోవడం అలవాటుగా మారిన సైకో బ్యాచ్ ఖాళీ ఖజనాతో చేయగలిగింది ఏముంది? ఇంతకుమించి మేం పీకేదేం లేదని ఆ స్టిక్కర్లు మీ మొఖాలకు వేసుకుంటే ఇంకా బాగుండేదేమోనంటూ యువనేత చురకలంటించారు.



# ప్రతి కుటుంబంతో నేరుగా మాట్లాడేలా 'కృత్రిమ మేథ'

(మొదటి పేజి తరువాయి)

చేసిన తప్పులు చెప్పండి. భవిష్యత్ లో మనం ఆదుకుంటామని భరోసా కల్పించండి అని సూచించారు. ఎంతపెద్ద నాయకుడైనా ప్రజల్లో ఉంటేనే గౌరవం. మీమీ పరిధిలో ప్రజలతో మమేకమై తేనే మీరు మంచి నాయకులు అవుతారని గుర్తుంచుకోండి. అంతిమంగా దళితుల ఓట్లు మనపార్టీకే పడాలి. పడేలాచేయండి. ముందు గడపగడపకు అన్నాడు. ప్రజలు ఛీకొట్టారు. ఇప్పుడేమో స్టిక్కర్లు వేయమంటున్నాడు. ఆ స్టిక్కర్ పై ఉన్నఫోటో ఉండాల్సింది ప్రజల ఇంటిగోడలపై కాదు, పోలీస్ స్టేషన్లో అని విమర్శించారు. ఒకవ్యక్తి బాబాయ్ ని చంపి, ఆ నేరాన్ని ఇతరులపైకి నెట్టి ట్విస్టులమీద ట్విస్టులు పెడుతూ, ప్రపంచంలో ఏసినిమాలో లేని విధంగా మలుపులుతిప్పాడు. మొన్న యర్రగొండపాలెంలో దళితుల్ని బలిచేసి, మనపై కుట్రచేయాలని ప్లాన్ చేశాడు. ఎంత కరుడుగట్టిన నేరస్తుడు ఇతను. రేపు తనింట్లో ఏదో ఒకటి చేసి, అదికూడా మనమే చేశామని చెప్పేంతటి ఘనుడు. బాబాయ్ ని చంపేశాడు. కన్నతల్లిని, చెల్లిని రోడ్లపాలు చేశాడు. యుగానికి ఒక యుగపురుషుడు పుట్టినట్టే, యుగానికి ఒక రాక్షసుడు పుడతాడు అనడానికి ఇతనే రుజువు. నాకు అనిపిస్తోంది రాష్ట్రాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడానికే ఈదుర్మార్గుడు పుట్టాడేమో అనిపిస్తోంది అని ధ్వజమెత్తారు. ఇలాంటివన్నీ ప్రజలకు అర్థమయ్యేలా, వారుచర్చించేలా చేయండి. దళితులకు ఏం చేశాడని నిలదీయండి. ఒక్కపిల్లాడిని అయినా చదివించాడా? ఎస్సీలకోసం ప్రత్యేకం గా ఒక్క బటన్ అయినా నొక్కాడా? అమ్మఒడి, ఆసరా పథకాలు అందరికీ ఇచ్చినట్టే, దళితులకు ఇస్తున్నాడు. ఎస్సీలకోసం విదేశీవిద్య అమలు చేశాడా? 4ఏళ్లలో ఒక్క విభిన్న ప్రతిభావంతుడికైనా చిన్న ట్రైసైకిల్ ఇచ్చాడా? ఇతను నవరత్నాలతో సంక్షేమం చేస్తున్నాడంటా? 10రూపాయలిచ్చి 100రూపాయలు దోచేయడం సంక్షేమమా? అని ప్రశ్నించారు. యర్రగొండపాలెం వెళితే, ఎస్సీ మంత్రి బట్టలు విప్పడం ఏమిటి? అతను చేసే పనుల్ని పోలీసులు ప్రోత్సహిస్తున్నారు. నాపై రాళ్లు వేయిస్తే నాకు ఏమవుతుంది? ఎన్.ఎస్.జీ కమెండో సంతోష్ కుమార్ కు గాయాలయ్యాయి. నాపై రాళ్లేస్తే ఎన్.ఎస్.జీ కమెండోలు కాల్పులు జరిపి, దళితులుచనిపోతే చంద్రబాబు దళితుల్ని చంపాడని విషప్రచారం చేయాలని చూశాడు. జగన్మోహన్ రెడ్డి అసలు మనిషా? మనిషిలా ప్రవర్తిస్తున్నాడా? అని చంద్రబాబు ధ్వజమెత్తారు. యర్రగొండపాలెంలో నేనేదో అన్నానంటున్నాడు. ఏమన్నానో చెప్పమంటే చెప్పరు. ఒకప్పుడు వ్యవసాయం దండగని చెప్పానని ప్రచారంచేశారు. ఆరోజు నేనుచెప్పింది అందరూ వ్యవసాయంపై ఆధారపడితే శాశ్వతంగా పేదరికంలో ఉండాల్సి వస్తుందని చెప్పాను. ఇద్దరు పిల్లలుంటే ఒకర్నిచదివించి, మరొకర్ని వ్యవసాయంలో పెట్టుకోండి అనిచెప్పాను. నాతండ్రిరైతు. నన్నుకూడా వ్యవసాయం చేయమంటే మహా అయితే 10 ఎకరాలు కొనేవాడిని. అలాకాకుండా రైతులు, రైతుకూలీల పిల్లలు నేడు విదేశాల్లో ఉండి లక్షలుసంపాదిస్తున్నారు అంటే ఎలా సాధ్యమైందన్నారు. ఆ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం బాగాలేకున్నాకూడా పేదరికం నిర్మూలనకోసం విద్యను, ఐటీరంగాన్ని ప్రోత్సహించాను. అలానే ఉమ్మడిరాష్ట్రంలో ఎస్సీలకోసం తొలిసారి ముందడుగు పథకం తీసుకొచ్చాను. ఎస్టీలకోసం చైతన్యం, బీసీలకోసం ఆదరణ, మైనారిటీలకోసం రోషిణి, పథకాలు తీసుకొచ్చాను. ఉద్యమకార్యాచరణ అమలుచేసి వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకితీసుకొచ్చాను. ఆ సమయంలో ఎస్సీల్లో పేదరికం ఎక్కువ ఉంది. పేదలుగా పుట్టాలని ఎవరూ అనుకోరు అంటే, ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అని వక్రీకరించారు. లోకేష్ మాటల్ని వక్రీకరించి ఎస్సీలను తిట్టినట్టుగా మార్చి, విషప్రచారం చేశారు. ఇవన్నీ దళిత వాడల్లో చెప్పి, ఈ ప్రభుత్వం దళితులకు చేసిన ద్రోహాన్ని గడపగడపకు తెలియచేయాలని పులుపునిచ్చారు.

**చైతన్యవంతులు కావాలి**

తప్పుడుసమాచారంతో ప్రజల్ని మోసగిస్తున్న జగన్ లాంటి పాలకుల్ని అడ్డుకోవాలంటే మీరు చైతన్యవంతులు కావాలి. దానికోసం బలమైన కేడర్ తయారుచేసుకోవాలి. రాజకీయం అనేది ఏకొద్దిమందితోనో చేసేదికాదు. అందరి భాగస్వామ్యం, అందరి ఆశీర్వాదం ఉంటేనే మనుగడ సాధించగలం అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తెలుగుదేశంపార్టీ 42వసంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇన్నేళ్లలో షెడ్యూల్ క్యాస్ట్ లకు మన



పార్టీ చేసిన పనులు ఎవరూ చేయలేదు. భవిష్యత్ లో చేయలేరుకూడా. వాటిని మనం ప్రజలకు చెప్పుకోలేకపోయాము అని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి వ్యక్తికూడా మన ఆలోచనలకు ప్రభావితమైతేనే మీరు,నేను విజయం సాధించినట్టు. ఎన్టీఆర్ ఇళ్లనిర్మాణంలో ఎస్సీ ఎస్టీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించారు. తొలిసారి ఎస్సీలకోసం గురుకులపాఠశాలలు పెట్టింది తెలుగుదేశంపార్టీనే. మానవవనరుల అభివృద్ధి కిందితరగతుల్లో రావాలనే, విద్య, వైద్యం వంటివాటికి ఇచ్చాము అని చెప్పారు. అంటరానితనం నిర్మూలన కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి, ఆ కమిషన్ ఇచ్చిన 42రికమండేషన్స్ అమలుచేసి, దళితులు స్వేచ్ఛ, సమానత్వాలతో సమాజంలో గౌరవంగా బతికేలాచేశాను. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెట్టి, కఠినశిక్షలు అమలుచేయించాను. ఎస్సీఎస్టీలకు ప్రత్యేకంగా కమిషన్లు, కార్పొరేషన్లు ఏర్పాటుచేసింది తెలుగుదేశమే. రాజశేఖర్ రెడ్డి వచ్చాక కార్పొరేషన్లను నిర్వీర్యంచేశాడు. కేంద్రప్రభుత్వం ఇచ్చే కొన్ని పథకాలకు రాష్ట్రప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వలేదు. ఇప్పుడున్నవారు 4ఏళ్లనుంచి ఎస్సీకార్పొరేషన్లకు రూపాయి ఖర్చుపెట్టలేదు. ఎస్సీ సబ్ ప్లాన్ కు రూపాయి కేటాయించలేదు. అమ్మఒడి నాన్నబుడ్డిగా మారింది. ఈ ప్రభుత్వం దళితులకోసం ప్రత్యేకంగా ఒక్కకార్యక్రమం అమలుచేసింది లేదు అని చంద్రబాబు వివరించారు. టీడీపీప్రభుత్వం దళితుకోసం 28ప్రత్యేక పథకాలు అమలుచేసింది. వాటి అమలు పర్ ఫెక్ట్ గా జరిగేలా చూశాం. దళితవాడల్లో సిమెంట్ రోడ్లు, కాలువలనిర్మాణం, తాగునీటి వసతికి అధికప్రాధాన్యత ఇచ్చాను. నాయకులందరూ ఎస్సీకాలనీల్లో పర్యటించాలని చెప్పి దగ్గరుండి పనులు చేయించేలా చూశాను. ఎస్సీకాలనీల్లో 6వేలకిలోమీటర్ల సి మెంట్ రోడ్లువేసింది టీడీపీ ప్రభుత్వమే. అన్నిఇళ్లకు 100యూనిట్ల ఉచిత కరెంట్ ఇచ్చాం. అలానే కాలనీల్లో మరుగుదొడ్లు నిర్మించాము. ఇలా మనంచేసినవి. అతను తీసేసినవి చూస్తే చాలా ఉన్నాయి. వీటిపై అవతలివారికి సవాల్ విసిరితే ఇక మాట్లాడలేరు అని చెప్పారు. తొలిసారి 2001లో జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి, 42 రికమండేషన్స్ అమలుచేసింది తెలుగుదేశమే. దాని అమలుకోసం 18 జీవోలు ఇచ్చాము. జీవోనెం-105 (అంటరా నితనం, దళితులపై అత్యాచారనిరోధానికి), జీవోనెం-107 (అత్యాచారాలు జరిగే అవకాశం ఉన్నప్రాంతాల్లో జిల్లా మానిటరింగ్ సెల్ పర్యవేక్షణ), జీవో-108 (అత్యా చారం జరిగే అవకాశం ఉన్నప్రాంతాల్ని కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, డీఎస్పీ స్థాయి అధికా రులు పరిశీలించడం), జీవో-110 (నేరస్తుల్ని శిక్షించేందుకు 10సంవత్సరాల అనుభ వం ఉన్నన్యాయమూర్తులతో ప్రత్యేకన్యాయస్థానాల ఏర్పాటు, 22 మొబైల్, 22 స్పెషల్ కోర్టుల ఏర్పాటు), జీవో-117 (అత్యాచార బాధితులకు నష్టపరిహారం) అని వివరించారు.

**ఎస్సీ రిజర్వేషన్ లు పెంపు**

ఎస్సీ రిజర్వేషన్లను 14శాతంనుంచి జనాభా దామాషా ప్రకారం పెంచినట్టు చంద్రబాబు చెప్పారు. ఎస్టీలకు 4 నుంచి 6శాతానికి పెంచాము. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఉన్నప్పుడు పట్టు బట్టి, చొరవచూపి మహానుభావుడు అంబేద్కర్ గారికి భారతరత్నవచ్చేలా చేశారు. ఈ విధంగా పథకాలు, సంక్షేమమే కాకుండా ఎస్సీలను వ్యక్తిగతంగా ప్రోత్సహించాము . బాలయోగిని తొలిసారి లోక్ సభ స్పీకర్ ని చేశాము. కే.ఆర్.నారాయణన్ ను రాష్ట్రప తిగా ఎంపికచేయడంలో టీడీపీ కీలకపాత్ర పోషించింది. మహేంద్రనాథ్ ను రాష్ట్ర తొలి ఆర్థికమంత్రిగా నియమించాము. కాకిమాధవరావుని రాష్ట్ర చీఫ్ సెక్రటరీని చేశాము. ఆయనే తొలిసారి..ఆయనే ఆఖరిసారి.

ప్రతిభాభారతిని అసెంబ్లీ స్పీకర్ ని చేశాము. ఉద్యోగాలకే పరిమితమైన రిజర్వేషన్లను తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రమోషన్లకు కూడా వర్తింపచేశాను. దళితులకు భద్రతతోకూడిన ఆస్తి ఉండాలని భూమికొనుగోలు పథకం తీసుకొచ్చి, భూములుకొని దళితులకు ఇచ్చింది దేశంలో ఒక్కతెలుగుదేశం పార్టీనే అని తెలిపారు. అంబేద్కర్ విదేశీవిద్య పథకంఅమలుచేసి 440మంది దళితయువతీ యువకుల్ని విదేశాలకు పంపించాము. నేను అంబేద్కర్ పేరుపెడితే, అదితీసేసి జగనన్న అనిపెట్టా రు. 4ఏళ్లలో కేవలం 10మందికి డబ్బులిచ్చి పేరుమార్చాడు. దళితయువతకు ఇన్నో వా కార్లు ఇచ్చింది తెలుగుదేశమే. చిన్నతరహాపరిశ్రమలు పెట్టుకోవాలనుకునేవారికి రూ.75లక్షల సబ్సిడీ ఇచ్చింది టీడీపీప్రభుత్వమేనన్నారు. రాజధాని అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంతో పాటు, స్మృతివనం ఏర్పాటుకు జీజంవేస్తే దాన్నిఆపేశారు. అంబేద్కర్ విగ్రహంతోపాటు, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం పెట్టాలనుకున్నాం. దళిత విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు. వారిని విద్యలో ప్రోత్సహించాలనే బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను తీసుకొచ్చాను. ప్రైవేట్ స్కూళ్లకంటే మిన్నగా సౌకర్యాలు ఉండేలా గురుకుల పాఠశాలల్ని ఏర్పాటుచేశాము. ఇతను వచ్చాక ఎక్కడైనా ఒక్క రెసిడెన్షియల్ పాఠశాల పెట్టాడా? పేదపిల్లలచదువుకు దూరంకాకూడదని బడిపిలుస్తోంది మళ్లీ బడికి వంటి కార్యక్రమాలు అమలచేశాం. చదువుకునే పిల్లల్ని పాఠశాలలకు తీసుకొచ్చే బాధ్యతనుఉపాధ్యాయులకు అప్పగించాం. దానివల్ల పేదపిల్లలు చదువుకున్నారు. 1997లో మనప్రభుత్వం అంటరానితనం నిర్మూలనకు శ్రీకారం చుట్టింది అని చెప్పారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం రాసేటప్పుడు 10ఏళ్లు రిజర్వేషన్లు పెట్టారు. 75ఏళ్లుగా ఇప్పటికీ ఆ రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. మనంకూడా మలుపు, ముందడుగు వంటి పథకాలు దళితుల కోసమే తీసుకొచ్చాం. పేదరికం - జనాభా ప్రకారంగా పథకాలు అమలుచేశామని చంద్రబాబు చెప్పారు. తెలుగురాష్ట్రాల్లో సంపదసృష్టించిందే తెలుగుదేశంపార్టీ. కొత్తగా జాతీయరహదారులు వేశాక, అనేకమార్పులు వచ్చాయి. అవి ప్రభుత్వ, ప్రైవేట్, పార్టనర్ షిప్ (పీపీపీ) భాగస్వామ్యంతోనే వచ్చాయి. అలానే సాంకేతికపరిజ్ఞానం బాగా పెరిగిందన్నారు. నిన్న ఒకఅమ్మాయిని చూశాను. చదువుకోవాల్సిన వయసులో పేదరికం వల్ల కూలి పనులకు వెళ్తోంది. ఆ అమ్మాయి నేను మాట్లాడుతుంటే ఫోన్ లో తమవారికి లైవ్ చూపిస్తోంది. ఆ అమ్మాయిని చదువుకుంటావా అని అడిగితే చదువుకుంటాను అన్నది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆ అమ్మాయిని చదివించే బాధ్యత తీసుకున్నాను. ఇలాంటివి ప్రభుత్వం చేయాలన్నారు.

**ప్రభుత్వంలో పోటీతత్వం**

పోటీతత్వం ప్రభుత్వంలో తీసుకొచ్చింది తెలుగుదేశంపార్టీనే. దానివల్లే రోడ్లువేయడం, విమానాశ్రయాలు, పోర్టులనిర్మాణం వంటివి సాధ్యమయ్యాయని చంద్రబాబు చెప్పారు. ఆదేవిధంగా %ా%-4 వి ధానానికి శ్రీకారం చుట్టాము. ఉపాధికోసం హైదరాబాద్, బెంగుళూరు వెళ్లాల్సిన పరిస్థితికల్పించారు. అమరావతిపూర్తై ఉంటే ఎవరూ ఎక్కడికి పోకుండా, అందరికీ ఉపాధి ఉద్యోగాలు లభించేవన్నారు. నేను చెబుతున్న ఫార్ములా పి 4 పాలసీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది మీరే. పి 4 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్. పేదల్ని ధనికుల్నిచేయడమే టీడీపీ నిర్దిష్ట విధానం. మనం పైకిరావడం కాదు. అందరినీ పైకి తీసుకు రావాలన్నదే నా ధ్యేయం అని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా దళితద్రోహి జగన్ రెడ్డి: దళితబాంధవుడు-పేదలపెన్నిధి చంద్రన్న పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, దానిలోని అంశాల్ని చదివి వినిపించారు.

# జగన్ ఒక హాలిడే సిఎం.. అందుకే అన్నీ హాలిడేలు

(మొదటి పేజి తరువాయి)

అండగా పోరాడుతుంది. జగన్ రైతు రాజ్యం తెస్తానని రైతులు లేని రాజ్యం తెచ్చాడు. దళిత రైతు రంగమ్మ కుటుంబాన్ని టిడిపి ఆదుకుంటుంది. తక్షణమే లక్ష రూపాయిలు ఆర్థిక సహాయం పార్టీ నుండి అందిస్తాం. అలాగే టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 10 లక్షల పరిహారం కూడా ఇస్తామని ప్రకటించారు.

**ధరల స్థిరీకరణ నిధి ఏమైంది?**

జగన్ చెప్పిన రూ.3500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఎం అయ్యిందని లోకేష్ ప్రశ్నించారు. రూ.12,500 రైతు భరోసా అన్న జగన్ ఇప్పుడు 7,500 ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. ఒక్కో రైతు దగ్గర నుండి రూ.25 వేలు కొట్టేసాడు జగన్. జగన్ పాలనలో ఆర్బీకే సెంటర్లు ఒక బోగస్. వాటి ద్వారా ఒక్క రైతుకి కూడా సాయం అందలేదు. మిర్చి, టొమాటో, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం తో పాటు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. రాయలసీమ లో మామిడి రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. మొదటి మూడు ఏళ్లలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. టిడిపి హయాంలో రూ.1986 కోట్ల తో ప్రారంభించిన ఆర్డీఎస్ రైట్ కెనాల్ పనులు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం. ఎల్ ఎల్ సి ఆధునీకరణ పనులు పూర్తి చేస్తాం. రాయలసీమ ను హార్టి కల్చర్ హబ్ గా మారుస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సబ్సిడీ లో డ్రిప్ ఇరిగేషన్ అందిస్తామని లోకేష్ చెప్పారు.

**జైలు ధ్యాసే తప్ప రైతు సమస్యలు పట్టడంలేదు**

వైసిపి పాలనలో క్యాబినెట్ లో వంచల్ గూడా జైలుకి నెక్స్ట్ వెళ్ళేది ఎవరూ అనే చర్చ తప్ప రైతులు సమస్యల గురించి ఏనాడూ చర్చించ లేదని లోకేష్ విమర్శించారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతే వ్యవసాయ శాఖ మంత్రి కోర్టులో దొంగ తనం చేసే పనిలో బిజీగా ఉన్నారు. జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపి దేశంలోనే నంబర్ 3 లో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2 లో ఉంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు 10 లక్షల పరిహారం ఇస్తాం అన్న జగన్ ఒక్క రైతు కుటుంబాన్ని కూడా ఆదుకోలేదు. జగన్ ది శాశ్వత భూ హక్కు పథకం కాదు అది భూ భక్ష పథకం. సర్వే తరువాత భూమి తగ్గించి పాస్ పుస్తకం ఇస్తున్నారు అని మంత్రులే మాట్లాడుతున్నారు. ఆయన సొంత భూమి మీకు ఇస్తున్నట్టు పాస్ పుస్తకం మీద జగన్ బొమ్మ వేస్తున్నారు. భూమి తగ్గితే అధికారుల చుట్టూ తిరగాలి అని ఉచిత సలహా ఇస్తున్నారు. రాయలసీమ రైతులకు వరంలా ఉన్న డ్రిప్ ఇరిగేషన్ ను జగన్ నిర్వీయం చేసాడు. టిడిపి హయాంలో సబ్సిడీ లో డ్రిప్ ఇరిగేషన్ అందజేసాం. టిడిపి హయాంలో రూ.50వేల కంటే తక్కువ ఉన్న రైతు రుణాలు అన్ని ఒక్క సంతకం తో మాఫీ చేసాం. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు సబ్సిడీ ధరకు అందజేసాం. టిడిపి హయాంలో భూసార పరీక్షలు, మైక్రో న్యూట్రియెంట్స్ అందజేసాం. ఏ పంటలు వెయ్యాలో కూడా చెప్పే వాళ్ళమన్నారు.

**జగన్ పాలనలో రైతుల కష్టాలు గాలికి**

ఇప్పుడు జగన్ పాలనలో రైతులని గాలికి వదిలేశారు. జగన్ పాలనలో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రేట్లు రెట్టింపు అయ్యాయి. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు సరఫరా చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు విచ్చల విడిగా అమ్ముతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? నకిలీ విత్తనాలు అమ్ముతున్న కంపెనీల పై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం ప్రకృతి పై నెపం నెట్టేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీలపై చర్యలు తీసుకుంటాం. మిర్చి రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. గిట్టుబాటు ధర కల్పించడం తో పాటు ఆదోని లో మిర్చి యార్డ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**రైతులు మాట్లాడుతూ...**

నకిలీ విత్తనాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయాం. దిగుబడి కూడా పూర్తిగా తగ్గిపోయింది. భూ సర్వే పేరుతో



వైసిపి ప్రభుత్వం వేధిస్తోందని రైతు నాగన్న చెప్పాడు. 12 ఎకరాలు కౌలు కి తీసుకొని పంట వేస్తే నష్టం వచ్చి భర్త అంజనయ్య ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు అని రంగమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్నో ఏళ్లుగా మా ఆధీనంలో ఉన్న భూమి ప్రభుత్వం లాక్కుంది. మిర్చి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నాం. పండిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అమ్ముకోవడం కోసం యార్డ్ లేక ఇబ్బంది పడుతున్నామని పలువురు రైతులు వాపోయారు.

**రైతుల ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

**కురువ రంగమ్మ, నెరుడుప్పల గ్రామం :** అప్పులపాలవ్వడంతో నా భర్త అంజనయ్య ఏడాదిన్నర క్రితం పురుగులమందు తాగి చనిపోయాడు. 12 ఎకరాలు కౌలుకు తీసుకుని మిరప, ఉల్లి సాగు చేశాం. రెండేళ్లలో 32 లక్షల నష్టం వచ్చింది. గ్రామంలో వారంతా అప్పులు తీర్చాలని ఒత్తిడి చేస్తున్నారు. ఊర్లో కూడా ఉండటం లేదు. ఉండటానికి సొంతిళ్లు కూడా లేదు. ప్రభుత్వం నుండి ఇప్పటికీ పరిహారం రాలేదు.

**బోయ శ్రీనివాసులు, బాపురం గ్రామం:** పత్తిసాగు చేసి చాలా నష్టపోయా. గతంలో ఎకరాకు 15 క్వింటాళ్ల పత్తి వచ్చేది..ఇప్పుడు 2 క్వింటాలు కూడా రావడం లేదు. నకిలీ విత్తనాల సరఫరాను నిర్మూలించాలి.

**పూజారి నాగప్ప :** నాలుగేళ్లుగా భూ సమస్య పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. మాతో కాదు..ఈ భూమి మీది కాదు అని ఎమ్మార్వో అన్నారు. భూమికి సంబంధించిన రికార్డులు నేను తీసుకొస్తానని చెప్పాను. అయినా మా పొలాన్ని ఆన్ లైన్ లో పెట్టడం లేదు. రీ సర్వే పేరుతో ప్రభుత్వం వేధిస్తోంది.

**రంగన్న, జగ్గాపురం గ్రామం:** మిర్చి మొదటి కోత విక్రయించా..కూలీలకు కూడా లేదు. రెండో పంట కల్లంలో ఉంది. క్వింటా 12 వేలకు అడుగుతున్నారు.

**కృష్ణమూర్తి, కొట్టాల గ్రామం:** మా బోరుకు మీటరు బిగించారు. విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తోంది..కట్టలేకపోతున్నాను.

**జె.బ్రహ్మానందరెడ్డి, ఇబ్రహీంపురం కొట్టాల గ్రామం :** సాగునీటి చెరువులను అధ్యయనం చేసి సాగునీరు ఇస్తే రైతులు బాగుపడతారు. బ్యాంకులు సకాలంలో రుణాలు ఇవ్వడం లేదు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి. వడ్డీరాయితీ లక్ష మాత్రమే ఇస్తున్నారు.

**మహేంద్ర రెడ్డి :** నేను 12 ఎకరాలు పత్తివేశా. కానీ ఎకరాకు 5 కేజీలు కూడా రావడం లేదు. తాడేపల్లిలో జగన్ ఏసీలో ఉంటే మేము పనులు చేసుకుని జీవిస్తున్నాం. యూరియా గతంలో 12 వందలు ఉంటే ఇప్పుడు రూ.2 వేల దాకా ఉంటుంది. మా సమస్యలు పరిష్కరించండి.



# అధికారంలోకి రాగానే ఆర్డీఎస్ కుడికాల్వ పనులు ప్రారంభం

## నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్డీఎస్ కుడికాల్వ పనులు ప్రారంభిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం రైతులు, దళితులు యువనేత నారా లోకేష్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. గత ప్రభుత్వంలో టెండర్లు పూర్తయిన ఆర్ డిఎస్ కుడికాల్వ పనులను ప్రారంభించాలి. కర్నాటకలో తుంగభద్ర డ్యామ్ నుంచి ఎల్ఎల్ సి కాల్వకు అండర్ గ్రౌండ్ పైప్ లైన్లు వేసి నీరు రప్పించాలి. కల్తీ విత్తనాలను అరికట్టి, ఎరువుల ధరలు తగ్గించాలి. వైసిపి ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు బిగిస్తున్న మీటర్లను రద్దుచేయాలి. ఉపాధి హామీ పథకానికి వ్యవసాయాన్ని అనుసంధానం చేయాలి. గత ప్రభుత్వ హయాంలో నందవరం ఎస్సీ కాలనీలో 218మంది దళితులకు 3సెంట్ల చొప్పున మంజూరుచేసిన పట్టాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసింది. రద్దుచేసిన పట్టాలను పునరుద్ధరించండి. 70సంవత్సరాలుగా ఎస్సీకాలనీ ప్రజలకు శ్మశానవాటిక లేదు. కాలనీలో సిసి రోడ్లు లేవు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం, చర్చి నిర్మాణానికి సహకారం అందించండి. గతంలో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 5లక్షలు, సహజ మరణానికి 2లక్షలు ఇచ్చేవారు. వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన ఆ పథకాన్ని కొనసాగించండి. గత ప్రభుత్వం దళిత ఆడబిడ్డల.కు పెళ్లికానుక కింద రూ.50వేలు ఇచ్చేది. వైసిపి ప్రభుత్వం వచ్చాక రద్దుచేసిన ఆ పథకాన్ని కొనసాగించండి అని వారంతా విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాయలసీమలో గత ప్రభుత్వంలో నిర్మించినవి తప్ప ఒక్క కొత్త ప్రాజెక్టును కూడా వైసిపి ప్రభుత్వం చేపట్టలేదు. గతంలో మాదిరిగా రైతులకు సబ్సిడీపై డ్రిప్స్ స్ప్రింకర్లను అందజేస్తాం. కల్తీవిత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం. సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందజేస్తాం. మోటార్లకు మీటర్లతో రైతులకు జగన్ ఉరితాడు బిగించాలని చూస్తున్నాడు. టిడిపి ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దుచేస్తాం.



వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేసి రాయలసీమలో వలసలను నివారిస్తాం. నందవరం ఎస్సీకాలనీ దళితులకు ఇళ్లపట్టాలు, ఇళ్లు మంజూరు చేస్తాం. దళితులకోసం గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నీ కొనసాగిస్తాం. నందవరం ఎస్సీ శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తాం. రైతులు, ఎస్సీలను మోసగించిన జగన్ కు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలి అని లోకేష్ పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు లోకేష్ పరామర్శ

ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇబ్రహీంపురంలో అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి రైతులను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మిర్చి కళ్ళంలోకి వెళ్లి రైతులు భీమయ్య, నాగేంద్ర, రైతు కూలీలతో యువనేత లోకేష్ మాట్లాడారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయామని లోకేష్ వద్ద మిర్చి రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం పంట నష్టం అంచనా వెయ్యడానికి కూడా ఎవరూ రాలేదని రైతులు వాపోయారు. విత్తనం వేసిన దగ్గర నుండి పంట తీసే వరకూ ఎకరానికి రెండు లక్షల ఖర్చు వస్తుంది. వైసిపి ప్రభుత్వ వచ్చిన తరువాత విత్తనం, ఎరువులు, పురుగుల మందుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. విత్తనం ప్యాకెట్ ధర గత ప్రభుత్వంతో పోల్చుకుంటే రూ.150 వరకూ పెరిగింది. పురుగు మందు డబ్బా రూ.400 పెరిగింది. నల్ల తామర, గజ్జి ముడత తెగుళ్లతో పంట దిగుబడి తగ్గిపోయింది. ఎకరాకు 8 నుండి 10 క్వింటాళ్ల దిగుబడి రావడం కష్టంగా మారింది. క్వింటా మిర్చి రూ.15 వేలు పలుకుతుంది. తడిసిన మిర్చి క్వింటా రూ.8 వేలు కూడా రావడం లేదు. ఎకరాకు 30 నుండి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తే తప్ప గిట్టుబాటు కాదు. ప్రకృతి సహకరించి క్వింటా రూ.20 వేలు వస్తేనే రైతు కి లాభం వస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీ ధరకే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందజేయాలి. పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి. కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చెయ్యాలి. మిర్చి అమ్ముకోవడానికి గుంటూరు వెళ్లాల్సి వస్తుంది. దీని వలన ట్రాన్స్ పోర్ట్ ఖర్చు పెరిగి తీవ్రంగా నష్టపోతున్నాం. జిల్లాలో మిర్చి యార్డ్ ఏర్పాటు చేయాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. పరదాల సిఎం కి రైతుల కష్టాలు కనపడవు. అవినాష్ రెడ్డి జైలు కి



పోకుండా కాపాడటంపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు అని లోకేష్ విమర్శించారు. అకాల వర్షాల కారణంగా మిర్చి, మామిడి, వరి రైతులు తీవ్రంగా నష్టపోతే పరదాల సిఎం జగన్ కి కనీసం సమీక్ష చేసే ఖాళీ లేదు.పంట నష్టం అంచనా వేసే దిక్కు లేదు. టిడిపి హయాంలో విత్తనాలు, ఎరువులు, మందులు సబ్సిడీ ధరకు అందించాం. మిర్చి రైతులు తరచూ తీవ్రంగా నష్టపోతున్నారు. మిర్చి పంటకు వస్తున్న తెగుళ్లతో పెట్టుబడి వ్యయం రెండితలు పెరిగిపోయింది. అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి, ఇతర పంటల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. తడిచి రంగు మారిన మిర్చిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఉదారంగా ఆదుకోవాలి. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల మాఫియా రాజ్యమేలుతుంది. రైతు రాజ్యం తెస్తానని పరదాల సిఎం రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీ ధరకు అందజేస్తాం. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు అమ్మే కంపెనీల పై చర్యలు తీసుకుంటాం. ఇక్కడి రైతులు మిర్చి అమ్ముకోవడానికి కర్నాటక, గుంటూరు వెళ్లాల్సి రావడంతో రైతులపై భారం పడుతోంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదోనిలో మిర్చి యార్డు, కోల్డ్ స్టోరేజ ఏర్పాటుచేస్తాం అని లోకేష్ ప్రకటించారు.

## గ్రామాల్లో డ్రెయినేజి సమస్యలు పరిష్కరిస్తాం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామంలో డ్రేనేజి, ఇతర సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శు క్రవారం మంత్రాలయం నియోజకవర్గం కల్లుదేవకుంట గ్రామస్తులు యువనేత నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న సిమెంటు రోడ్లు మీ హయాంలో నిర్మించినవేనని యువనేతకు చూపి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు. మా గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు చేయాలి. సాగునీటి సమస్య పరిష్కారానికి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది, అండర్ గ్రౌండ్ డ్రేనేజి ఏర్పాటుచేయాలి.పిహెచ్ సిలో డాక్టర్, రెగ్యులర్ స్టాఫ్ ను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గ్రామపంచాయితీలకు చెందిన రూ.8660 కోట్లు దొంగిలించారు. నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాను. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## నిత్యవసరాల ధరలు, పన్నుల భారం తగ్గిస్తాం

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారం తగ్గిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇబ్రహీంపురంలో మహిళా రైతుకూలీలతో లోకేష్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రోజుకి రూ.250 కూలీ వస్తుంది. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారంతో బ్రతకడం కష్టంగా మారింది. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల ప్లాంట్ నిర్వహణ ను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసింది. డ్రైనేజ్ వ్యవస్థ లేక అనారోగ్యం బారిన పడుతున్నాం. సాగు నీరు లేక వ్యవసాయ పనులు కూడా ఉండటం లేదు. ఎంతోమంది గ్రామాన్ని వదిలి పనుల కోసం వలస పోతున్నారు అంటూ లోకేష్ వద్ద మహిళా రైతు కూలీలు ఆవేదన వ్యక్తంచేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు నీటి ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి స్థానికంగా వ్యవసాయ పనులు దొరికేలా చేస్తాం. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ద్వారా నీరు అందిస్తాం. వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన ఎన్టీఆర్ సుజల కార్యక్రమం తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## పెండింగ్ ఇంటి బిల్లులు అన్నీ చెల్లిస్తాం

నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న ఇళ్ల బిల్లలన్నీ చెల్లిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇబ్రహీంపురం గ్రామస్తులు యువనేత నారా లోకేష్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. పక్కా ఇళ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్ డిఎస్ కుడికాల్వను మా గ్రామానికి విస్తరించి సాగు, తాగునీటి సమస్య పరిష్కరించాలని నిర్ణయించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక మా ప్రాంతానికి ఆర్ డిఎస్ కాల్వ రాకుండా అడ్డుపడ్డారు. గతంలో గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో మా పొలాలకు నీరందేది. ఇప్పుడు ఆ నీటిని కూడా రాకుండా చేశారు. మాధవరం మండలంతోపాటు మా గ్రామ సాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్ డిఎస్ కుడికాల్వను విస్తరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రజలెవరూ ప్రశాంతంగా జీవించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదు. 30లక్షల ఇళ్లు కడతానని చెప్పి నాలుగేళ్లలో 5 ఇళ్లు మాత్రమే కట్టిన దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను కూడా జగన్ ఇతర పథకాలకు మళ్లిస్తున్నారు. ఆర్ డిఎస్ కాల్వను విస్తరించి ఇబ్రహీంపురం గ్రామస్తులు తాగు, సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## అర్హులు అందరికీ ఇళ్ల స్థలాలు

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక నడకైరవాడి, మాచాపురం గ్రామాల్లో అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు, ఇళ్లు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం మాచాపురం, నడకైరవాడ గ్రామస్తులు లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. 2009లో నడికైరవాడి గ్రామం వరదకు ముంపునకు గురైంది. వరద కారణంగా మా ఇళ్లన్నీ పాడైపోయాయి. కొందరి స్వార్థపూరిత ఆలోచనల కారణంగా మాకు ఇళ్లస్థలాలు కేటాయించలేదు. ప్రస్తుతం స్థలాలు లేక తాత్కాలిక రేకుల షెడ్లు వేసుకొని జీవనం సాగిస్తున్నాం. టిడిపి అధికారంలోకి వచ్చాక మాకు ఇళ్లస్థలాలు, ఇళ్లు కేటాయించండి. మా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపండి. మాచాపురంలో ఎస్సీలు, బిసిలు, కాపులకు శ్మశానవాటిక లేదు. టిడిపి ప్రభుత్వం వచ్చాకు మా కులాలకు విడివిడిగా స్థలాలు కేటాయించండి. గురురాఘవేంద్ర చిలకలడోన ఎత్తిపోతల పథకం కింద సాగయ్యే 4,500 ఎకరాల్లో మాచాపురం గ్రామ పొలాలు కూడా ఉన్నాయి. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ ఫుట్ బాల్ ఒక మీటరు ఎత్తులో నిర్మించడం వల్ల పంప్ హౌస్ కు నీరు సరిగా అందడం లేదు. మాచాపురం ఎస్సీ కాలనీలో తాగునీటి కుళాయిల్లో నీరు గతంలో సరిపడా వచ్చేది.గత నాలుగేళ్లుగా తాగునీటి సమస్య తీవ్రమైంది. ఎస్సీ కాలనీలో ఇంతవరకు ఎవరికీ ఇంటి స్థలాలు ఇవ్వలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చాక ఎస్సీలకు ప్లాట్లు, కాలనీకి తాగునీరు అందించండి అని వారు కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. మాచాపురం వాసులు కోరిన విధంగా శ్మశాన వాటికలకు స్థలం కేటాయిస్తాం. చిలకలడోన లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ సమస్యను పరిష్కరించి సజావుగా నీరందేలా చేస్తాం. ఎస్సీ కాలనీతోపాటు గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం పోరాడుతాం





(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమం అమలు చేసి చూపింది తెలుగుదేశం పార్టీయే నన్నారు. పదికోట్ల మంది తెలుగు ప్రజలు ఎన్టీఆర్ కు నివాళులు అర్పిస్తున్నారని చెప్పారు. ఒక నాయకుడు మరొక నాయకుడిని ఏవిధంగా ప్రభావితం చేస్తారో రజనీకాంత్ చక్కగా వివరించారని ప్రశంసించారు. రజనీకాంత్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు. ఒక శక్తి. ఎన్టీఆర్ ఎక్కడ వుంటే అక్కడ స్ఫూర్తి వుంటుందన్నారు. భాషతో సంబంధం లేకుండా విదేశాల్లోనూ రజనీకాంత్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారని చెప్పారు. మంచి మానవత్వం వున్న వ్యక్తి రజనీకాంత్ అని చంద్రబాబు ప్రశంసించారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు రజనీకాంత్ ను ఆహ్వానించగా వే సినిమా చిత్రీకరణ ను సైతం రద్దు చేసుకొని వచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తి తెలుగుజాతిలో శాశ్వతంగా వుండాలని అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ నటించిన విధంగా భవిష్యత్ లో ఎవరూ చేయలేరన్నారు. తెలుగుజాతి శాశ్వతంగా గుర్తుంచుకునే వ్యక్తి ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఎన్టీఆర్ నటించిన విధంగా భవిష్యత్ లో ఎవరూ చేయలేరన్నారు. అధికారం కోసం కాకుండా దేశ రాజకీయాలలో మార్పు తెచ్చేందుకే ఎన్టీఆర్ సంకల్పించారు అని వివరించారు. తెలుగుజాతి అవమానాలకు గురవుతుంది అని ఎన్టీఆర్ బాధపడ్డారన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కాపాడేందుకు ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారని చెప్పారు. తెలుగు చరిత్ర వున్నంత వరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వుంటారని పేర్కొన్నారు. సినీ రాజకీయ రంగాలలో బాలకృష్ణ రాణిస్తున్నారు అని చంద్రబాబు ప్రశంసించారు. బసవరామ తారకం క్యాన్సర్ ఆసుపత్రిని సేవాభావంతో నడిపిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ మెచ్చిన పాత్రికేయుడు వెంకటనారాయణ అని చంద్రబాబు ప్రశంసించారు. ఎన్టీఆర్ పై తొలినాళ్లలో వెంకట నారాయణ పుస్తకం రాసారాన్నారు. ఎన్టీఆర్ గురించి దేశానికే కాకుండా ప్రపంచానికే తెలియచెప్పారని అభినందించారు.

## వెయ్యేళ్ల తెలుగు వెలుగు ఎన్టీఆర్

### నందమూరి బాలకృష్ణ

వందేళ్ల క్రితం ఓ వెలుగు పుట్టింది. ఆ వెలుగు మరో వెయ్యేళ్లు వెలుగుతుంది. తెలుగు వెలుగు ఎన్టీఆర్. నటనకు జీవం పోసిన నటధీరశాలి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అసమాన నటుడు. ఎన్టీఆర్ పౌరాణిక పాత్రలకు ప్రాణం పోశారు. ఎన్టీఆర్ పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసేవారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లో రాణించారు. ఎన్టీఆర్ రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చారు. ఎన్నో సాహసోపేత పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకావిష్కరణ కార్యక్రమం ఎన్టీఆర్ సొంత జిల్లాలో జరపడం సంతోషంగా ఉంది. ఎన్టీఆర్ తనయుడిగా నేను పుట్టడం పూర్వజన్మ సుకృతం. ఎన్టీఆర్ లాంటి నటుడు ప్రపంచంలో ఎక్కడా వెతికినా కనిపించరు. నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకునేలా చేసింది ఎన్టీఆర్. రాజకీయాలంటే ఏంటో తెలియని వాళ్లకు కూడా రాజకయ చైతన్యం కల్పించారు ఎన్టీఆర్. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని, పాలనను తీసుకెళ్లిన మహానుభావుడు ఎన్టీఆర్.

# చంద్రబాబు గెలిస్తే ఎపి నంబర్ 1: రజనీకాంత్

మాట్లాడవద్దని అనుభవం చెబుతున్నా. ఈ సభను చూస్తే మాట్లాడాలి అనిపిస్తుందని చంద్రబాబును ప్రశంసించారు. చంద్రబాబు విజన్ వున్న నాయకుడు. చంద్రబాబు ఘనత దేశ విదేశీ నాయకులకు కూడా తెలుసు. హైదరాబాద్ ను హై టెక్ నగరంగా మార్చారు అని రజనీకాంత్ చంద్ర బాబును ప్రశంసించారు. ఇటీవల చాలాకాలం తర్వాత హైదరాబాద్ ను సందర్శిస్తే తాను న్యూయార్క్ లో వున్ననా? అన్న అనుమానం కలిగిందన్నారు. ఎన్టీఆర్ ఆత్మ చంద్రబాబును దీవిస్తుంది అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు. ఆరేడు సంవత్సరాల వయసులో పాతాళభైరవి సినిమా చూశా. లవకుశ రజతోత్సవ వేడుకలు ఎన్టీఆర్ ను చూసానని చెప్పారు. శ్రీకృష్ణ పాండవీయం లో ఎన్టీఆర్ ను చూసి మైమరచి పోయాన న్నారు. తాను కండక్టర్ అయ్యాక ఎన్టీఆర్ ను అనుకరించి నటించినట్టు చెప్పారు. అది చూసి తన స్నేహితులు సినీ రంగంలో కి వెళ్లాలని ప్రోత్సహించారన్నారు. తనపై ఎన్టీఆర్ ప్రభావం ఎంతో వుందన్నారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ పాటించే వారని చెప్పారు. దానవీరశూరకర్ణ లో ఎన్టీఆర్ లా వుండాలనుకున్నాను. ఎన్టీఆర్ లా మేకప్ వేసుకుని ఫోటో దిగి తన స్నేహితుడికి చూపిస్తే తనను కోతిలా ఉన్నావని హేళన చేసాడని ఆనాటి సంఘటనను గుర్తు చేసుకున్నారు.




## ఎన్ఆర్ఐ టిడిపి సెల్‌లో శిక్షణ పొందిన 10 మందికి యుఎస్ఎకి చెందిన కంపెనీలో ఉద్యోగాలు

### నియామక పత్రాలు అందజేసిన నారా చంద్రబాబు నాయుడు

చంద్రబాబు నాయుడు విజనరీతో. వేమూరి రవి ఆధ్వర్యం లో ఏర్పడిన ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ లో ఇస్తున్న శిక్షణ పూర్తిచేసిన నిరుద్యోగ యువతకు వివిధ రంగాలకు చెంది న సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. అమెరికాలో స్థిరపడిన తెలుగువారిని వారు స్థాపించిన కంపెనీల బ్రాంచ్‌లను ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించే విధంగా ఎన్ఆర్ఐ టీడిపి సెల్ విశేష కృషి చేస్తుంది. ఇందులో భాగంగా అమెరికాలోని బోస్టన్ నగరంలో నివసిస్తున్న ప్రముఖ ఎన్ఆర్ఐ తేలప్రోలు సూర్య గారు ఇటీవలే తమ సంస్థ బ్రాంచ్ ని మంగళగిరిలో ప్రారంభించారు. గత 15 రోజుల క్రితం వారు ఇక్కడ శిక్షణ పొందిన ఐదుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈరోజు మరో 10 మంది ఇక్కడ శిక్షణ పొందిన వారిని నియమించు కున్నారు. ఈ సందర్భంగా వారి నియామక పత్రాలను ప్రియతమ నాయకుడు తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎన్ఆర్ఐ టిడిపి సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజ శేఖర్ ఆధ్వర్యంలో పార్టీ సెంట్రల్ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, శానిటీ స్టాఫింగ్



కంపెనీ రీజనల్ మేనేజర్ సిరిగిరి సుబ్బుతో పాటు పది మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ టిడిపి పిలుపు మేరకు ఇక్కడ తమ కంపెనీ బ్రాంచ్ ను స్థాపించి పలువురికి ఉద్యోగాలు అందిస్తున్న తేలప్రోలు సూర్య గారిని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

చైతన్యరథం

**మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో 'దళిత ద్రోహి జగన్ రెడ్డి-దళితుల బాంధవుడు, పేదల పెన్నిధి చంద్రన్న' అన్న పుస్తకంపై జరిగిని చర్చ కార్యక్రమంలో టిడిపికి చెందిన పలువురు దళిత నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.**

**వైసిపి ఎమ్మెల్యేలు జగన్ పాలనలో దినదిన గండంగా బ్రతుకుతున్నారు - వర్ల రామయ్య**



జగన్ మామ అని దళితుల చేత పిలిపించుకుంటూ మామ అనే పదానికి జగన్ రెడ్డి అర్థం మార్చేశాడు. మామ అని అంటూ దళితులను నయవంచన చేశారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులపై సామాజిక వివక్ష పెరిగిపోయింది. వైకాపాలోని దళిత ఎమ్మెల్యేలు దినదిన గండంగా బ్రతుకుతున్నారు. ప్రభుత్వంకు సలహా ఇచ్చిన విమర్శిస్తున్నారని అనుకుంటారేమో అని దళిత ఎమ్మెల్యేలు బయపడుతున్నారు. నర్సీపట్నం దళిత డాక్టర్ సుధాకర్ లా నన్ను చంపేస్తారేమో అని వైకాపా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి భయపడుతోంది. అందుకే అమె తన నియోజకవర్గానికి కూడా వెళ్లలేకపోతోంది. ఇది వైకాపాలో దళిత ఎమ్మెల్యేల పరిస్థితి అని వర్ల జగన్ పై ధ్వజమెత్తారు.

**ముఖ్యమంత్రులందరిలో జగన్ అతిపెద్ద నయవంచకుడు - నక్కా ఆనంద్ బాబు**



జగన్ రెడ్డి దళితులకు చేసిన వంచన దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేడు. 27 దళిత పథకాలను రద్దు చేశారు. దళితులకు రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కుల కోసం కూడా అడుక్కునే పరిస్థితి కల్పించారు. అందుకే జగన్ రెడ్డి దళిత ద్రోహి అనే పుస్తకం తీసుకొచ్చాం. అంతేకాకుండా రాబోయే రోజుల్లో దళిత ద్రోహి జగన్ రెడ్డి అన్న స్టికర్ లను ప్రతీ ఇంటికి తీసుకెళుతాం. 2019 ముందు దళిత వాడల్లో వర్షం కురిస్తే ప్యాంట్లు పైకి ఎత్తిపట్టుకునే నడిచే పరిస్థితులు ఉండేవి. చంద్రబాబునాయుడు అధికారం 2014 అధికారం చేపట్టిన తర్వాత 2019 లో అధికారం దిగిపోయే నాటికి దళిత కాలనీల్లో 6 వేల కి.మీ సీసీరోడ్లు వేశాం. జగన్ రెడ్డి గత నాలుగేళ్లుగా ఒక్క కి.మీ అన్న దళితవాడల్లో రోడ్డు వేశారా? ఇసుక మాఫియాను ప్రశ్నించిన వర ప్రసాద్ శిరోముండనం పై దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి స్పందించినా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి స్పందించడానికి టైం లేదు. జగన్‌పై నోరెత్తితే దళితులపై ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రయోగిస్తున్నారు. దళితులకు 14 శాతం రిజర్వేషన్లను 15 శాతంకు పెంచిన ఘనత తెలుగుదేశంది. జగన్ రెడ్డి దళిత వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి తీసుకెళతాం.

**కాల్పుల్లో దళితులను బలిపెడదామని జగన్ కుట్ర -బాల వీరాంజనేయ స్వామి**



జగన్ రెడ్డి దళిత వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళుతాం. దళితుల్లో జగన్ రెడ్డిపై వ్యతిరేకత పెరగడం వల్లే దళిత మంత్రి సురేష్ చేత నడిరోడ్డుపై చొక్కా విడిపించారు. సిగ్గులేకుండా చొక్కా తెలుగుదేశం వాళ్లు చింపారని మేరుగ నాగార్జున పచ్చి అబద్దాలు ఆడుతున్నారు. అసెంబ్లీలో నాపై దాడి చేసి నేనే వారిపై దాడి చేశానని అబద్ధమాడారు. అసత్యాలను ప్రచారం చేయడంలో వైకాపా నాయకులు సిద్ధహస్తులు. ఎర్రగొండపాలెంలో చంద్రబాబు నాయుడి రోడ్ షోపై. ఎన్.ఎస్.జీపై రాళ్లు విసిరి ఎన్.ఎస్.జీ కాల్పుల్లో దళితులను బలిపెడదామని జగన్ రెడ్డి కుట్రపన్నాడు. అది కాస్త విఫమవడంతో దళిత నాయకులను తాడేపల్లి ప్యాలెస్ కు పిలిపించుకుని మీటింగ్ పెట్టుకున్నాడు జగన్.

**లోకేష్ మాటలను వక్రీకరించి లబ్దిపొందాలనుకున్నాడు - ఎం.ఎస్ రాజు**



జగన్ రెడ్డి ఒక దళిత ద్రోహి. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు, నేరాలు పెరిగిపోయాయి. డా. సుధాకర్ దగ్గర నుంచి డా. అచ్చెన్న వరకు దళితులపై వేలాది దాడులు జరిగాయి. అనంతపురంలో స్నేహలత. కడపలో నాగమ్మ. రేపల్లె రైల్వే స్టేషన్ లో దళిత మహిళ, సి.ఎం ఇంటి సమీపంలోని తాడేపల్లిలో మరో దళిత మహిళ రేప్ కు గురైతే జగన్ రెడ్డి పరామర్శించిన పాపాన పోలేదు. మరణాల్లో కూడా కులాన్ని చూసే దుర్మార్గుడు జగన్ రెడ్డి. దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన పార్టీ వైకాపా. పార్టీలకు అతీతంగా సబ్రమణ్యం కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్న పార్టీ తెలుగుదేశం. దళిత పథకాలను జనరలైజ్ చేసి దళితులను నట్టేట ముంచిన మోసగాడు జగన్ రెడ్డి. లోకేష్ అనని మాటలను వక్రీకరించి రాజకీయ లబ్దిపొందాలని జగన్ రెడ్డి కుయుక్తులకు పాల్పడ్డాడు. నంద్యాల జిల్లా. డోన్ నియోజకవర్గంలో అంబేడ్కర్ విదేశీ విద్యపై అంకులప్ప అనే దళితుడి అడిగిన ప్రశ్నకు లోకేష్ చెప్పిన సమాధానాన్ని మార్ఫింగ్ చేసి అసత్యాలను ప్రచారం చేయాలని చూశారు. లోకేష్ చర్చకు రావాలని సవాల్ విసరడంతో తోకముడిచారు.

**దళిత గిరిజనులతో జగన్ మైండ్ గేమ్ - వంగలపూడి అనిత**



నా ఎస్సీలు. నా ఎస్టీలు అంటూ జగన్ రెడ్డి దళిత-గిరిజనులతో మైండ్ గేమ్ ఆడుతున్నాడు. జగన్ రెడ్డి మైండ్ గేమ్‌కు దళిత-గిరిజనులు పడిపోయే రోజులు పోయాయి. జగన్ రెడ్డి ప్రభుత్వంపై నోరు విప్పితే దళితులపైనే అట్రాసిటీ కేసులు పెడుతున్నారు. దళిత మహిళలపై హత్యచారాల్లో దేశంలోనే ఏపీని నం.1 స్థానంలో నిలిపిన ఘనత జగన్ రెడ్డిది. ఎక్కడో హైదరాబాద్ లో జరిగిన ఘటనపై దిశ చట్టం తీసుకొచ్చానని చెబుతున్న జగన్ రెడ్డి ఇంటి ప్రక్కనే అత్యాచారంకు గురైన దళిత మహిళను ఎందుకు పరామర్శించలేదు?

**అమరావతి రాజధానిని నాశనం చేసిన ఘనుడు జగన్ - రామాంజనేయులు**



15 దళిత నియోజకవర్గాల చుట్టూ ఉన్న అమరావతి రాజధానిని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్ రెడ్డి. 'దళిత ద్రోహి జగన్ రెడ్డి-దళిత బాంధవుడు. పేదల పెన్నిధి చంద్రన్న' పుస్తకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళుతాం. రాజ్యాంగ స్ఫూర్తితో దళితుల శాశ్వత అభ్యున్నతికి. సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసింది. నారా చంద్రబాబు నాయుడు దళితుల సాధికారతకు అహర్నిశలు కృషి చేశారు. ఆయన స్ఫూర్తితోనే నేను 'సోషియో-ఎకనామిక్ కండీషన్స్ ఆఫ్ ఎస్సీస్ ఇన్ కర్నూలు డిస్ట్రిక్ట్: యాన్ ఎంపిరికల్ స్టడీ' అన్న అంశంపై పరిశోధన చేశాను. నా పరిశోధనకు శ్రీకృష్ణదేయరాయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ కూడా ప్రదానం చేసింది. దళిత బాంధవుడు. దళితుల పెన్నిది నారా చంద్రబాబు నాయుడి చేతుల మీదుగా నా దళిత సోదరుల మధ్యలో ఆ గ్రంధాన్ని తీసుకోవడం నాపూర్వజన్మ సుకృతం.







ఎన్టీఆర్ అసెంబ్లీ. చారిత్రక ప్రసంగాల పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో అతిథిగా పాల్గొనేందుకు అమరావతి వచ్చిన అగ్ర నటులు రజనీ కాంత్‌ని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తేనీటి విందుకు ఆహ్వానించారు. రజనీకాంత్ ఉండవల్లిలోని నారా చంద్రబాబు నాయుడు ఇంటికి వచ్చారు. రజనీ కాంత్‌కి టీడీపీ అధినేత సాదర స్వాగతం పలికారు.



చైతన్యరథం

# టీడీపీ గెలుపుతోనే బీసీల గెలుపు

చదువుతోనే బీసీల సామాజిక అభివృద్ధి సాధ్యమని టీడీపీ గుర్తించింది: అయ్యన్నపాత్రుడు





బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి, రారాజులను చేసింది తెలుగుదేశం పార్టీ, నందమూరి తారకరామారావే. జగన్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలుగుదేశం నుండి బీసీలను దూరం చేయలేరని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన విశ్వబ్రాహ్మణ, నగరాలు, చాత్తాడ శ్రీవైష్ణవ, శిష్టకరణాలు సాధికార సమితుల శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజకీయంగా సామాజికంగా గౌరవం లభించింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోజే నాటిన మొక్క అనే నేను. అతి చిన్న వయసులోనే నన్ను ఎమ్మెల్యేని చేసి ఈరోజు ఈ స్థాయిలో నిలిపిన ఘనత నాడు బీసీలకు అండగా ఉండాలని ఎన్టీఆర్ తీసుకున్న చొరవే. బీసీలు బాగుపడాలన్న అభివృద్ధి చెందాలన్నా చదువుతూనే సాధ్యమని విద్యలో బీసీలకు ప్రోత్సాహం అందించారు. ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టి బీసీలు చదువుకోవాలని తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తాపత్రయపడింది. అండగా నిలిచింది. అలాంటి పరిస్థితుల నుండి నేడు ఏ రోజు ఎక్కడ ఎవరి మీద దాడి జరుగుతుందో తెలియని పరిస్థితిని జగన్ రెడ్డి సృష్టించారు. మన నిధులు కాజేస్తున్నాడు. ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశాడు. రాజకీయ అవకాశాలు దూరం చేశాడు. ఇలాంటి బీసీ ద్రోహి జగన్ రెడ్డిని తరిమేస్తేనే బీసీలకు మేలు జరుగుతుందని చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ముందుకెళ్లిన రోజు అన్ని రకాలుగా ముందంజలో నిలుస్తాము. ప్రస్తుతం బీసీల్లో ఉన్న చీలికలు మనల్ని మరింతగా వెనక్కి నెడుతున్నాయి. ఆ చీలికలని జగన్ రెడ్డి అవకాశంగా తీసుకొని మరింతగా చీల్చి రాజకీయంగా వాడుకుంటున్నాడు. పారిశ్రామిక రాయితీలు రద్దు ద్వారా బీసీల్లోని అనేక వర్గాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితులు మారాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి. అప్పుడే విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు మెరుగైన స్థాయి దక్కుతుంది.

శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు ఎల్లప్పుడూ బీసీలను అభివృద్ధి చేయడంపైనే దృష్టిపెట్టారని, సంచార జాతర అన్నింటిని ఏకం చేస్తూ ఎంబీసీ కార్పొరేషన్ పెట్టి ఒక తాటిపైకి తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఈ సందర్భంగా నాలుగు సాధికార కమిటీలకు రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్లను కొల్లు రవీందర్ నియమించారు. ఈ కార్యక్రమంలో సాధికార సమితుల కోఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి, విశ్వబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ నరసింహచార్యులు, నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్, శిష్టకరణాల సాధికార సమితి కన్వీనర్ హక్కు మహంతి రాజా, చేత్రాడ శ్రీ వైష్ణవ సాధికార సమితి కన్వీనర్ వసుంధర, బీసీ ఫెడరేషన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజం రాఘవేంద్ర, విశాఖపట్నం పార్లమెంట్ బీసీ అధ్యక్షులు తమ్మిన విజయకుమార్, ఎన్టీఆర్ జిల్లా బీసీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ సహా పలువురు బిసి సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.















## బుసలు కొడుతున్న వైసిపి ప్రభుత్వ కుల వివక్ష

- జాతీయ ట్రైబల్ కమీషన్‌కు వర్ల రామయ్య పిర్యాదు -

■ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కులవివక్ష కోరలు విప్పి బుసలు కొడుతోంది.

■ ఆత్మకూరు వైకాపా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తన పత్రికా సమావేశం గిరిజన మహిళపై కులవివక్షకు పాల్పడ్డారు.

■ యూనాది కులానికి చెందిన ఆత్మకూరు మునిసిపాలిటీ చెర్మన్ వెంకటరమణమ్మను పత్రికా సమావేశంలో నిలబెట్టి అవమానించారు.

■ ఆత్మకూరుకు ప్రథమ మహిళ వెంకటరమణమ్మను గిరిజన మహిళ అయినందుకే ఎమ్మెల్యేలతో సమానంగా గౌరవించలేదు.

■ గిరిజన మహిళను నిలబెట్టి అవమానించడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మార్గదర్శకాలను ఉల్లంఘించడమే.

■ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్ -3 ప్రకారం శిక్షార్హం.

■ శాసనసభ సభ్యుడిగా ఉన్న మేకపాటి విక్రమ్ రెడ్డి చట్టాలను ఉల్లంఘించడం దారుణం.

■ పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన వారిపై అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసేలా పోలీసులను ఆదేశించండి.

■ సామాజికంగా వెనుకబడిన అణగారిన వర్గాల వారి హక్కులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోండి.

చైతన్యరథం

https://www.telugudesam.org/



గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించకుండానే నీటి పన్నును పెంచడం దారుణం.అధికార పార్టీ కార్పొరేటర్ కార్పొరేషన్‌లో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని ఆరోపిస్తే అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేశారు.

- కూన రవి కుమార్, మాజీ ఎమ్మెల్యే

## లక్ష్మీపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో కోళ్ల లలితకుమారి



జామి మండలం, లక్ష్మీపురం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ జామి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గనివాడ ఎర్నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు సిరిపురపు రామ చంద్రరావు, గుడిసెట్టి సన్యాసిరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిష్మాకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమము" ను లక్ష్మీపురం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీఅప్పల రాంప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి



అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం, వాతంగి, అమినాబాదు,లోదొడ్డీ గ్రామ పంచాయతీలలో మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని.ఇంటింటికీ వెళ్లి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వైఫాల్యలను ప్రజలకు వివరించి.రచ్చబండ నిర్వహించిన టిడిపి ఇంఛార్జి.మాజీ ఎమ్మెల్యే శ్రీమతి వంతల రాజేశ్వరి ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ, నియోజవర్గ మహిళా అధికార ప్రతినిధి మాకాడ బుల్లమ్మ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి,మాజీ ఎంపీపీ రెడ్డి రమణ.దుసరపాము ఎంపీటీసీ నల్లారి సత్యనారాయణ, పెదిరెడ్ల సత్యనారాయణ,బుజ్జి,రాధాకృష్ణ,వీరబాబు,నక్కరాజు, కోటం సత్తిబాబు,మరిచర్ల శ్రీను,అద్దేపల్లి శివ,చెక్క లోవరాజు,సుంకర ప్రసాద్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



మే 28న ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా నెలరోజుల పాటు 100 ప్రాంతాల్లో వంద పుట్టినరోజు వేడుకలు నిర్వహించేందుకు రూపొందించిన శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. విజయవాడ వేదికగా నిర్వహించి శత జయంతి ఉత్సవాల అంకురార్పణకు చేపట్టిన నేపథ్యంలో నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన కేక్ ను మాజీ కార్పోరేటర్ ధర్మవరం సుజాతరావు, డాక్టర్ గణేష్ కుమార్ కట్ చేశారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు సినిమా, రాజాకియ, పరిపాలన రంగంలో చరిత్ర సృష్టించిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజలే దేవుళ్ళ సమాజమే దేవాలయం స్ఫూర్తితో తెలుగువారికి ఎనలేని సేవలందించారని పేర్కొన్నారు. తిరిగి తెలుగువారికి, తెలుగుదేశంపార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతోనే పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ లు ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేపట్టారని అన్నారు. ఈ రాష్ట్రంలో సామాన్యుడు బ్రతకడం కష్టంగా మారిందని, వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేతలు వజ్రా వతమ్మ, సాదన సరోజనమ్మ, మహంకాళి వెంకట రమణయ్య, ఈశ్వరీబాయి, సరస్వతమ్మ, పద్మసింగ్, డివిజన్ అధ్యక్షులు ఎనికిపాటి చెంగయ్య, అద్దంకి చంద్ర, సిద్దకళాచారి, మన్నారు స్వామి, మునిశేఖర్, శివకుమార్ , సురేంద్ర సింగ్, షకీర్, మెహీన్, సుదా, సుబ్బారావు, పి.వి. రత్నం, చిన్నబ్బాయి, హరి, బల్లోల చంద్ర, ముని తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ శ్రీ నందమూరి.తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కైకలూరులోని కొరుకొల్లు రోడ్డు సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళు లర్పించారు. తదనంతరం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కె కె బాబు సహకారంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు అన్నదానం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపిలోని మాజీ ఎమ్మెల్సీ,మాజీ జెడ్పీటీసీ,మండలఅధ్యక్షులు, పట్టణ, రాష్ట్ర,పార్లమెంటు, నియోజకవర్గ, మండల,గ్రామ, మరియు టిడిపి వివిధ అనుబంధ విభాగాల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య జగన్ నాటకం



రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్న వైయస్ వివేకానంద రెడ్డి హత్య జగన్ కను సన్నల్లోనే జరిగిందని ఇది జగమెరిగిన సత్యం డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అని అన్నారు.బేతంచర్ల టౌన్ నందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఉన్నం ఎల్లా నాగయ్య, షేక్షావలి చౌదరి, కాకర్ల తిరుమలేష్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా వివేకానంద రెడ్డి అడ్డు వస్తారని ముందుగానే ఊహించుకొని పక్క ప్లాన్ ప్రకారం హత్య చేయించడం జరిగింది. హత్య జరిగిన రోజు నుండి జగన్మోహన్ రెడ్డి నాటకానికి తెరలేపి కేసును తప్పుదోవ పట్టించారని వారన్నారు.



పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తణుకు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అధ్యక్షతన తణుకు నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు. శిక్షణ కార్యక్రమంలో మనటిడిపి యాప్ గురించి ట్రైనర్ ఉప్పులూరి చంద్రశేఖర్ ఆర్.టి.ఎస్ ట్రైనర్ మీసాల రవికుమార్ పాల్గొన్నారు.




గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే డా.కే.ఏ. నాయుడు వైసిపి ప్రభుత్వానికి సెల్ఫీ సవాల్ విసిరారు. గత టిడిపి హయాంలో భీమసింగి చెక్కెర కర్మాగారం అభివృద్ధి కోసం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో చేశారన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



విలీన గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించకుండానే నీటి పన్నును పెంచడం దారుణం. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఏలూరు కార్పొరేషన్ ప్రస్తుతం అవినీతి కూపంగా మారిపోయింది.

- బడేటి చంటి, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి

# పార్టీని బలోపేతం చేస్తూ భవిష్యత్తు ఎన్నికలకు సిద్ధం కావాలి : ముద్దరబోయిన



బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ భవిష్యత్తు ఎన్నికలకు సిద్ధం అవ్వాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇందార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూజివీడు పట్టణం, చాట్రాయి, ముసునూరు,నూజివీడు రూరల్,ఆగిరిపల్లి మండలాల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్ల చేరిక, ఓటర్ల తొలగింపు అంశాలపై గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల హౌస్ హెూల్డ్ మాపింగ్ నిర్వహించి, పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ వైఫల్యాలను వారి దృష్టికి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు.

## పాదయాత్రలో ఆతిథ్యం ఇచ్చిన వారికి కృతజ్ఞతలు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్ర సమయంలో ప్రతి గ్రామం లోను రాత్రి వేళల్లో బస ( నైట్ హాల్ట్ ఉన్నటువంటి ) ఏర్పాటు చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఇంటికీ సతీసమేతముగా వెళ్లి కృతజ్ఞతలు తెలిజేసి వారు చూపించిన ఆప్యాయత అనురాగానికి ధన్యవాదములు తెలిజేశారు. మీ అందరి ఆశీర్వాదములు నాపై ఎప్పుడూ ఉండాలని కోరుతూ జ్యోతుల లక్ష్మి దేవి నవీన్ దంపతులు ఆతిథ్యం ఇచ్చిన వారికి బట్టలు పెట్టి పాదయాత్ర సమయంలో వారితో తీసుకున్న ఫోటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అభిమానులు, జగ్గంపేట, గండేపల్లి మండ లనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



బుట్టాయగూడెంలోని శ్రీ వేంకటేశ్వర థియేటర్‌లో పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి నియోజకవర్గం పరిశీలకులు కోళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శావిలి సుభాష్ చంద్రబోస్ మన టీడిపి యాప్ ఇన్స్టాల్ చేసి లాగిన్ చేసుకుని ఆ యాప్ లో ఉన్న ఫ్యూచర్స్ నీ తెలియజేయటం జరిగింది. కొండపల్లి రవి ఆర్టీఎస్ గురించి ట్రైనింగ్ వివరించటం జరిగింది. వాకా కళ్యాణ్ ఓటర్ హౌస్ మ్యాపింగ్ గురించి శిక్షణా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో, కోళ్ళ నాగేశ్వరరావు, బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించే ప్రతి అంశాన్ని క్యాడర్ అంది పుచ్చుకోవాలి అని, అరాచక వాది జగన్ రెడ్డి పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కల్గించటం కోసం అందరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



తొండంగి మండలం పి.ఈ చిన్నయ్యపాలెం, సీతారామపురం గ్రామాలలో టిడిపి సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు అధ్యక్షతన "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, రామచంద్రపురం టీడీపీ ఇంచార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం,తుని టీడీపీ ఇంచార్జి యనమల దివ్య పాల్గొన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తొండంగి మండల టీడీపీ ప్రెసిడెంట్ చొక్కా అప్పారావు, తుని పట్టణ టిడిపి ప్రెసిడెంట్ యినుగంటి సత్యనారాయణ, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీఎత్తున హాజరయ్యారు.



19 వ డివిజన్ నందు నిర్వహించిన వైసీపీ దుర్మార్గపు పాలనలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేమి ఖర్మ మన కాకినాడకు కార్యక్రమంలో కాకినాడ సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు.



పిఠాపురం టౌన్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ అధ్యక్షతన జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి, పిఠాపురం పరిశీలకులు వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇన్చార్జిలు, బుత్ ఇన్చార్జిలు, మరియు మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు.

## ఆధారిత పన్ను పేరిట ఆస్తి పన్నులను భారీగా పెంచిన వైసిపి



ఏలూరు కార్పొరేషన్ పరిధిలో విలువ ఆధారిత పన్ను పేరిట ఆస్తి పన్నులను భారీగా పెంచివేసి, నగర ప్రజలను దోచుకునేందుకు పాలకులు ప్రయత్నిస్తు న్నారంటూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి ధ్వజమెత్తారు. అశాస్త్రీయంగా ఆస్తి పన్ను పెంపు, విలీన గ్రామాలలో భారీగా మంచినీటి పన్ను పెంపునకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో ఏలూరు కార్పొరేషన్ కార్యాల యం వద్ద శుక్రవారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ 2021 నుంచి విలువ ఆధారిత పన్ను అమల్లోకి వచ్చిందని, అప్పటినుంచి ఏటా 15శాతం మేర ఆస్తి పన్ను పెంచుతూ ఈ ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాన్ని మోస్తోందని ధ్వజమెత్తారు.

## జగన్ ప్రభుత్వంలో వ్యవసాయరంగం కుదేలు : గన్ని వీరాంజనేయులు



ఉంగుటూరు మండలం కంసాలిగుంట గ్రామంలో జరిగిన ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి మరియు రచ్చబండ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుని పార్టీ ఇచ్చిన నమూనాలో గన్ని వ్రాసుకున్నారు. గన్ని మాట్లాడుతూ పరదాలు దాటి వస్తే ఏమవుతుందో చిన్న జగన్ కు తెలిసి వచ్చిందని, ప్రజలలో ఎంత వ్యతిరేకత ఉందో అర్ధమవుతుందన్నారు. విద్యాదీవెన బటన్ నొక్కుడు కార్యక్రమంలో సభనుంచి జనం బారికేడ్లు పడగొట్టుకుని పారిపోతుంటే ఏమని అర్థం చేసుకోవాలి. జనం మాకొద్దు జగన్ అంటున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం కుదేలయింది. జగన్ అప్పుల అప్పారావు మాదిరిగా ఉన్నాడు. దొరికిన కాడికి అప్పులుచేస్తు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు. అన్నింట మీద పన్నులు వేస్తూ జగన్ తుగ్లక్ లెక్క ప్రవర్తిస్తున్నాడు.చరాష్ట్రాన్ని మూడు ముక్కలు చేస్తున్న జగన్ ను ఇంటికి పంపించే సమయం వచ్చిందని, మనందరం జగన్ ను రాష్ట్రం నుంచి తరిమేద్దామని ఆయన పిలుపు నిచ్చారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

సాగునీటి రంగంపై జగన్ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోంది. రాయలసీమ ఎత్తిపోతల, పల్నాడు ప్రాజెక్టుల ఊసేలేదు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి ముందుకు కదలడం లేదు. రివర్స్ డ్రామాతో పోలవరాన్ని గోదావరిలో ముంచేసారు. రైతు ద్రోహిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# దమ్ముంటే సమాధానం చెప్పాలి

## అరుణ్ కుమార్ మీ ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపండి: తంగిరాల



'ఉత్తర కుమారుడిలా చాలెంజ్‌లు చేయడం కాదు.. ప్రతి పక్ష నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా మీ నాయకుడికి' అని నందిగామ టిడిపి ఇంచార్జి తంగిరాల సౌమ్య ప్రశ్నించారు. నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శక్రవారం వైసీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, యువ నాయకులు నారా లోకేష్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తన కార్యాలయంలో ప్రకటనలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'వైసీపీ ప్రభుత్వం వచ్చాక మన రాష్ట్రంలో దళితులకు జరిగిన అనేక అన్యాయాల గురించి ప్రతిపక్ష నేత చంద్రబాబు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్ముంటే జగన్ రెడ్డి జవాబు చెప్పి ఉండేవాళ్లు, ఆ ప్రశ్నలకు ఆయన దగ్గర జవాబులు లేనందు వల్లే దళితుల చేత్తో దళితుల కన్ను పొడిపించేందుకు మిమ్మల్ని ఊసికొల్పి మాట్లాడించారన్న వాస్తవాన్ని ముందుగా మీరు అర్థం చేసుకోవాలి మిస్టర్ అరుణ్ కుమార్' అన్నారు. ప్రభుత్వ ప్రతినిధిగా మీరు మాట్లాడి ఉండి ఉంటే ప్రతిపక్ష నాయకుడు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి కానీ, రెండు నెలల తర్వాత జరిగే అసెంబ్లీకి రండి అక్కడ చర్చించుకుందాం అంటూ 'ఉత్తర కుమారుడిలా చాలెంజ్‌లు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు.



## బాపట్ల అన్న క్యాంటీన్‌లో 350మందికి అన్న వితరణ

పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు శు క్రవారం 180వ రోజు బాపట్ల కు చెందిన రవి వేగేశన రాయప్పరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.



## టిడిపి నాయకులు అధ్వర్యంలో అన్న కాంటీన్ ఏర్పాటు

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కైకలూరులోని కొరుకొల్లు రోడ్డు సెంటర్లో గల ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కె.కే.బాబు సహకారంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీటీసి మాజి సభ్యురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో నందమూరి కుటుంబ సభ్యులు

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు నందమూరి కుటుంబ సభ్యులు విజయవాడ చేరుకున్నారు. బాలకృష్ణ ఇప్పటికే నగరానికి చేరుకొని సూపస్టార్ రజనీకాంత్‌కు స్వాగతం పలకగా, ప్రస్తుతం నందమూరి రామకృష్ణ, లోకేశ్వరి, ఎన్టీఆర్ మనవడు శ్రీనివాస్ విజయవాడ చేరుకున్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, ఆయన స్ఫూర్తిని రాబోయే తరాలకు అందిస్తామని నందమూరి రామకృష్ణ అన్నారు.



## ఇంటింటికీ తిరుగూతూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ..

పామర్రు టౌన్‌లో శుక్రవారం నియోజకవర్గ టీడిపి ఇంచార్జి వర్ల కుమార్‌రాజా అధ్వర్యంలో పామర్రులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. ప్రజా సమస్యలను ఇంటింటికీ తిరిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి పానుగంటి సందీప్, పార్లమెంట్ నాయకులు దాలిపర్తి ప్రసాద్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కెదరాశిపల్లి శ్రీనివాస్, పామర్తి విజయ్ శేఖర్, జేజి బాబు, కోటే మనోజ్, చాట్ల చిన్న రమేష్, తుంగల అంజిబాబు, కాయల సాంబయ్య వీరంకి వెంకటేశ్వరావు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం

రేపల్లెలోని వీరవల్లి ఫంక్షన్ హాలులో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం ఊకదంపుడు ప్రకటనలు: నిమ్మల



ప్రతి ధాన్యం గింజ కొంటామని ప్రభుత్వం ఊదరగొడుతుంది కానీ ఏ రైస్ మిల్లు దగ్గర చూసినా ట్రాక్టర్ మీద, లారీల మీద 3, 4 రోజులు పాటు ప్రతి మిల్లు దగ్గర ధాన్యం బస్తాలతో రైతులు పడిగాపులు కావలసిన పరిస్థితి ఉందని ఎమ్మెల్యే నిమ్మలరామానాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కష్టపడి పంటను పండించిన పంటను ధాన్యం అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్తే అక్కడ సివిల్ సప్లై ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి వాళ్లే సంబంధిత మిల్లుకు పంపించి మళ్లీ ఈ మిల్లు దగ్గర దింపుకోవడానికి ఎదురు డబ్బులు 5వేలు,10 వేలు,20 వేలు కట్టమంటే రైతు పరిస్థితి ఏమిటి? ఇప్పటికే రైతు పంట పండించడానికి అప్పుల పాలయ్యాడు, తిరిగి ధాన్యం అమ్ముకోవడానికి కూడా ఎదురు డబ్బులు చెల్లించాలంటే రైతు ఏమైపోతాడు? నూకలు ఉన్నాయని చెప్పి ధాన్యాన్ని నిలువరించిన పరిస్థితి ఇంతకుముందు ఎన్నడూ చూడలేదు అన్నారు. ఇప్పుడు కొత్తగా ఈ ప్రభుత్వ విధానాలు రైతు మెడలకు ఉరితాళ్లు అయ్యాయి అన్నారు. ప్రతి ధాన్యం గింజ కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు రైతులకు అండగా ఉంటాం. ఎటువంటి నిబంధనలు లేకుండా, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతులు కోసం రోడ్డు ఎక్కడం కాదు, తాడేపల్లి రాజప్రసాదాన్ని కూడా ముట్టడిస్తామని తెలియజేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



అనుమతుల్లేని 21 కోట్ల విలువైన పది లక్షల ట్రామాడాల్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్న సూడాన్ ప్రభుత్వం. మూడున్నర కోట్ల ట్రామాడాల్ ట్యాబ్లెట్లను అక్రమ రవాణా చేసినట్లుగా విచారణలో గుర్తించిన ముంబై కస్టమ్స్ అధికారులు.

– డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి ఇంచార్జి

## 200 కోట్ల టన్నుల గ్రావెల్‌ను వైసీపీ గద్దలు దోచుకున్నాయి

**మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్**



పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలంలో గ్రావెల్ తవ్వకాలు ఇష్టా రాజ్యంగా జరుగుతున్నాయని, వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మొత్తం ఆరు గ్రామాల పరిధిలోని 500 ఎకరాల్లో 200 కోట్ల టన్నుల గ్రావెల్‌ను వైసీపీ గద్దలు దోచుకున్నా యని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేబ్రోలు మండలంలోని చేకూరు, వీరనాయునిపాలెం గ్రామాల్లో కోట్ల రూపాయల ప్రజా సంపదను దోచుకుంటున్న వ్యక్తుల వెనుక సీఎం కార్యాలయం సిబ్బంది ప్రోత్సాహంతో పాటు స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నా రెవెన్యూశాఖ, మైనింగ్ అధికారు లు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. గ్రావెల్ వాహనాలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని, స్థానికులు ఆందోళన చేసినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. పోలీసుల అండదండలతోనే మాఫియా గ్యాంగ్ ఈ దందాను కొనసాగిస్తున్నారని, ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యేకు భారీగా ముడుపులు అందాయన్నారు. గ్రావెల్ మైనింగ్ తవ్వకాలు సీఎంకు తెలియకుండా జరిగే అవకాశం లేదన్న నరేంద్రకుమార్. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో సహా అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. పంచాయతీ చెరువులను కూడా ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారని, కనీస నిబంధనలు పట్టించుకోకుండా ఎక్కువ లోతుకు తవ్వకాలు చేపట్టడంతో పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. గ్రావెల్ మాఫియాను అడ్డుకునేందుకు కోర్టులో కేసు వేస్తామని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.

## సాయి కల్యాణిని సత్కరించిన గురుమూర్తి



గన్నవరం దాడి ఘటన కేసులో అక్రమ అరెస్టుకు గురై బుధవారం బెయిల్ పొందిన అనంతరం జైలు నుంచి తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయికల్యాణి విడుదలైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారంనాడు సాయి కల్యాణి, కుటుంబ సభ్యులను కృష్ణా జిల్లా, గన్నవరం నియోజక వర్గం, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ లోని వారి నివాసంలో టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వీరంకి గురుమూర్తి, టీడీపీ నేతలు పరామర్శించారు. వైసీపీ ప్రభుత్వంపై సాయి కల్యాణి చేస్తున్న పోరాటానికి గాను శాలువాతో సత్కరించి అభినందించారు. అరెస్టు జరిగిన తీరు, కుటుంబ సభ్యులపై పెట్టిన మరో అక్రమ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురు మూర్తి స్పందిస్తూ, సాయి కల్యాణిని అక్రమ అరెస్టు చేసిన తీరు, వారి కుటుంబ సభ్యులపై పోలీస్ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో ప్రతిపక్షాలపై, మహిళలపై వైసీపీ ప్రభుత్వం దాడులు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నరసరావుపేట కేంద్రంగా మాదకద్రవ్యాల తయారీ : చదలవాడ



నరసరావుపేట కేంద్రంగా మాదకద్రవ్యాల తయారీ సంస్థ అని ఈనాడులో వచ్చిన కథనం పై స్పందిస్తూ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సేఫ్ పార్మ కంపెనీని సందర్శించారు. సేఫ్ పార్మ కంపెనీలో డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ సేఫ్ సంస్ సంస్థను ,2019 లో వైసీపీ నాయకుడు శ్రీధర్ రెడ్డి కొనుగోలు చేశారని పేరు మార్చకుండా కంపెనీని కొనసాగిస్తున్నారని చెప్పారు. ట్రేమడాల్ మత్తు పదార్థాన్ని ఉగ్రవాదుల ఉపయోగిస్తారని ట్రేమడాల్ ఉపయోగించడం వలన మైండ్ చాలా షార్ప్ గా పని చేస్తుందని.అందువల్ల ఎటువంటి దాడులకైనా తెగబడతారన్నారు.ఈ డ్రగ్ ను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు.ప్రజా ఆరోగ్యన్ని దృష్టి లో పెట్టుకొని నేషనల్ డ్రగ్స్ నిబంధనలకు లోబడి మోతాదుకు మించకుండా వివిధ డ్రగ్ కంపెనీలు వీటిని తయారు చేస్తుంటాయని తెలిపారు.

## పల్నాడు జిల్లా కేంద్రంగా యువతను బానిసలుగా చేస్తున్న వైసిపి



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లోనే పల్నాడు జిల్లా కేంద్రంగా నరసరావుపేట లో డ్రగ్స్ మాఫియా నిర్వహిస్తున్నా రన్నారు. అంతేకాకుండా నరసరావుపేట కేంద్రంగా భారీ ఎత్తున జరుగు తున్న ట్రామాడాల్ ట్యాబ్లెట్ల అక్రమ రవాణా బయటపడిం దని, ఇప్పటికే కొన్ని వందల కోట్లలో ట్యాబ్లెట్లను అక్రమ రవాణా చేసినట్లు గుర్తించారన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థులు, యువతను ఈ వైకాపా ప్రభుత్వం మత్తుకు బానిసలను చేస్తూ, వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు... ఒక శక్తి

- గుంటూరులో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

- పాల్గొన్న సినీ నిర్మాత సి.అశ్వినిదత్



ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు... ఒక శక్తి అని, ఆయన ఎక్కడుంటే అక్కడ స్ఫూర్తి ఉంటుందని ప్రముఖ సినీ నిర్మాత సి. అశ్వనీదత్ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. మొదటిగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వై.వి హనుమంతరావు, సింగంశెట్టి సుధాకర్, కొండమడుగుల సుబ్బారెడ్డి, గోలి బాలజోజి, పెండెం వెంకటేశ్వర్లు, గాలి సాంబశివరావు మరియు ఎన్టీఆర్ అభిమానులు ఉప్పు సత్యనారాయణ, పి. సాంబశివరావు, వాసిరెడ్డి సురేష్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం అశ్వనీదత్ మాట్లాడుతూ... 1974 సంవత్సరంలో అన్న ఎన్టీఆర్ సినిమా కోసమే తామంతా మద్రాస్ కు వెళ్ళేవాళ్లమని, అలాంటిది ఎన్టీఆర్ తో సినిమాలు తీస్తానని అనుకోలేదన్నారు. ఎన్టీఆర్ అంటే పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరు అని, విభిన్న పాత్రల్లో నటించి మెప్పించారని అన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక యుగపురుషుడు అని సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఆయనకు కులం, మతం వంటి బేధాలు లేవని, తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని వెల్లడించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాజకీయాలను సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్... ఆయనకు సాటి ఎవరు లేరు... అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలోనే ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు... పేదవాడికి పట్టెడన్నం పెట్టలేని రాజకీయాలెందుకు... ప్రజా సంక్షేమాన్ని మరిస్తే రాజకీయాలే వ్యర్థమని తెలిపిన మహానేత అని కొనియాడారు. తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో రారాజు ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో సీఎం అయిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేదలను దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ రాజకీయ పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి దేశ రాజకీయాలలోనే పెను మార్పులు తీసుకువచ్చారు. ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఇవాళ అన్ని పార్టీలు దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్నారు. నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలనే ఆశయంతోనే తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు.

## పార్టీకి నవ నాయకత్వం కావాలి : చంద్రబాబు



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడిని గుంటూరు అర్బన్ పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ శుక్రవారం జాతీయ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 3 రోజుల పాటు జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రనికి కార్యక్రమం దిగ్విజయంగా జరిగిన సందర్భంగా ప్రభాకర్ చంద్రబాబుని కలిశారు. తాడికొండ నియోజక వర్గంలో జరిగిన ఇదేం ఖర్మ - మన రాష్ట్రనికి కార్యక్రమానికి ప్రభాకర్ చేసిన కృషిని అభినందించారు. ఇలానే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. యువతే పార్టీకి భవిష్యత్తు అని, పార్టీకి నవ నాయక త్వం కావాలని చంద్రబాబు అన్నారు. పార్టీ ఎలాంటి కార్యక్రమా లకు పిలుపునిచినా నేను ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని ప్రభాకర్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం . పార్టీకి పూర్వ వైభవం వచ్చేంతవరకు నిరంతరం అందరితో కలిసి, కలుపుకొని పనిచేస్తానని ప్రభాకర్ అన్నారు.

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/



సంక్షేమం పేరుతో ఒక రూపాయి ఇస్తూ వంద రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు.
– కాల్వ శ్రీనివాసులు, పార్లమెంటు అధ్యక్షులు

## రానున్న ఎన్నికల్లో వైసిపి చిత్తు చిత్తు ఓడిపోవడం ఖాయం

మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి



చిత్తూరు జిల్లా, పలమనేరులో రానున్న ఎన్నికల్లో వైసిపి చిత్తు చిత్తుగా ఓడి పోయడం ఖాయమని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి అన్నారు. పలమనేరు టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమరనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి ఏమి మాట్లాడాగో తెలుస్తున్నదని, కోడి కత్తి, చిన్నాన్న హత్య ను ఎన్నికలకు ఎలా వాడుకున్నాడో ఇప్పుడు తెలుస్తున్నదని ఆయన అన్నారు. ఆదినారాయణ రెడ్డి, బిటెక్ రవి పై నెట్టిందుకు ప్రయతించారని. తన సోదరి సునీతా ముందే తెలిపారు. తప్పు జరుగుతున్నది అని సీబీఐ కు అప్పగించమని ఆమె కోరింది.సీబిఐ నే బెదిరించారు. ఈ రాష్ట్రంలో సీబిఐ పనిచెయ్యడం లేదు అని పక్క రాష్ట్రం సీబీఐ కు బదిలీ చేశారన్నారు. గూగుల్ టేకవర్ లో వీరి బండారం బయటపడిందని, వారి కుటుంబంలోనే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని దీన్ని ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు, టిడిపి పైన ఈ హత్యా యత్నం నెట్టే ప్రయత్నం చేశారు. ఇలాంటి వారికి ఈ రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా అని ప్రశ్నిస్తున్నాను. రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుసుకొని టిడిపి కి ఓట్లు వేయడం ఖాయమన్నారు. వైసిపి నాయకులు టిడిపి గేట్ల ముందు పార్టీలో చేరడానికి బారులు తీరుతున్నారన్నారు.

## మైనారిటీలపై ఎందుకంత కక్ష జగన్? : జితేంద్ర గౌడ్



రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలపై జగన్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు ప్రత్యక్ష సాక్ష్యం ఇదిగో అంటూ గుంతకల్లు మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ సెల్ఫీ చాలెంజ్ చేశారు. గుంతకల్లు పట్టణంలో గత టిడిపి హయాంలోగుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఎంఎస్‌డిపి నిధులతో ప్రభుత్వ ఉర్దూ కళాశాల, ముస్లిం,మైనార్టీ బాలుర,బాలికల వసతి గృహం (హాస్టల్). టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ.10.75 కోట్లు నిధులు కేటాయించి భవనాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లుగా ముస్లిం మైనార్టీ పిల్లలకు ముస్లిం,మైనార్టీ బాలుర వసతి గృహమును కేటాయించకుండా ఆర్‌డిఓ ఆఫీస్ గా వాడుకుంటుంది. ప్రభుత్వ ఉర్దూ కళాశాలను బాలికల వసతి గృహములు పూర్తయిన, వాటిని ప్రారంభించకుండా కాలయాపన చేస్తుందని ప్రస్తుతం ఆ భవనాలు శిథిలావస్థకు చేరుకుని. అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా తయారయ్యాయని, మాది మైనార్టీ ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆ భవనాలను ముస్లిం మైనార్టీ పిల్లలకు కేటాయించాలని గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ సెల్ఫీ చాలెంజ్ విసిరారు.

## బేడ, బుడగ, జంగాల జీవో 144 ను రద్దు చేయించండి



ఎస్సీ ఉపకులాలైన బేడ, బుడగ, జంగాలకు రాయలసీమలో నివాసం లేరని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 144 ను తక్షణమే రద్దు చేయించి బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని పాదయాత్రలో నారా లోకేష్ బాబుకు పలు సమస్యలు విన్నవించారు. అలాగే దళితుల అభివృద్ధికి ఉపయోగపడే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టానికి శాశ్వత చట్టం తీసుకువచ్చి నిధులను దారి మళ్లించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలకు లోకేష్ బాబు స్పందిస్తూ.... అధికారంలోకి వచ్చిన వెంటనే బేడ బుడగజంగాలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తో పాటు కార్పొరేషన్లకు నిధులను కేటాయించి దళిత గిరిజనులకు ఉపాధి ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామన్నారు. జగన్ మాయమాటలకు దళిత గిరిజనులు మరోసారి మోసపోరాదని లోకేష్ బాబు తెలిపారు.



జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి ఆదేశాల మేరకు గ్రామ నాయకులు చంద్రమౌళి కదిరన్న మల్లేశ శివకుమార్, కె శంకరప్ప తిమ్మప్ప పెద్దన్న మల్లన్న నరసింహులు, నరసింహులు మైకు నాగప్ప,కార్యకర్తలు పెద్ద అంజినప్ప గజ్జల క్రిష్టప్ప ఉప్పర గోపాల్ మైకు గంగాధర్ ముత్యాలు నాగేంద్ర సిద్దన్న హనుమయ్య శ్రీరాములు సుబ్బారాయుడు, నాగరాజు మరియు టీడీపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరించడం జరిగింది.

## బద్వేలులో వైసిపి నేతల దౌర్జన్యం పరాకాష్టకు చేరింది

### టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



వితంతు మహిళ అని కూడా చూడకుండా అధికార మదంతో వైసీపీ నేతల దౌర్జన్యాని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బద్వేలు మండలం చెన్నం పల్లె గ్రామంలో లక్ష్మీ దేవి అనే మహిళ గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటిని దౌర్జన్యంగా ఇంటిని కూల్చారన్నారు. ఇంటిలో సామాన్లు బయటపడేసి,విలువైన వస్తువులు చల్లచదురు చేసి ఒక భయబ్రాంతులకు గురి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యం చేసిన వైసీపీ గుండాలపై జిల్లా ఎస్పీ, మరియు బద్వేలు ఆర్డీఓ. కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. నష్టపోయిన బాధితకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి, ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇవ్వాలని శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు.

## వైసిపి ప్రభుత్వం వల్ల పడుతున్న ఇబ్బందులను వివరిస్తున్న చదిపిరాళ్ళ భూపేష్



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు (9,10) వార్డులలో ఇదేం ఖర్మ -మన రాష్ట్రానికి కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇందార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, విధానాల వలన రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, అవస్థలు వివరిస్తూ, ప్రజల పైన పన్నుల రూపంలో ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజల నడ్డి ఏవిదంగా విరుస్తుందో ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి ప్రసంగం



2024 ఎన్నికలకు పూర్తిస్థాయిలో సమాయతం కావడానికే ఈ సమగ్ర శిక్షణా కార్యక్రమమని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ప్రసంగించారు. సాంకేతికంగా పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకోవలసిన ఆవశ్యముంది. ప్రజా వ్యతిరేక విధానాలపై వైకాపా పార్టీ వారికే తాము గెలవడం కష్టం అనే అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలనుకుంటే పోల్ మేనేజ్మెంట్ లో టిడిపి సానుభూతిపరుల ఓటర్లను తొలగించి 4 లేదా 5 శాతం తగ్గించగలిగితే కొన్ని నియోజకవర్గాల్లో రాణించవచ్చనే ఆలోచనతో వారు ఉన్నారు. దాన్ని మనం ఏవిధంగా ఎదుర్కోవాలనే ఆలోచనతోనే అందరినీ సమాయత్తం చేసేందుకే ఈ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారో వారికే భవిష్యత్తులో బాధ్యతలు అప్పగిస్తామన్నారు. పెద్దల సహకారం సూచనలతో ముందుకెళ్దాం. ఈ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు పడ్డాం. ఆర్థికంగా చితికిపోయాం. అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా బాధ్యత తీసుకొని ఆదుకుంటామని ఆయన అన్నారు. పార్టీకి నష్టం చేకూర్చే వారిని సహించేది లేదని, నష్ట నివారణ చర్యలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇబ్రహీంపురంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద గత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసింది. నీరు అందించడం చేతగాక పాడుబెట్టిన వైసిపి నేతలు స్టిక్కర్ మాత్రం వేసుకున్నారు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



జగ్గంపేటకు మండలం కాట్రావులపల్లెకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు గుణిపల్లి లచ్చన్నకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ట్రై సైకిల్ అందించారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత జగ్గంపేట పర్యటనకు వెళ్లినప్పుడు లచ్చన్న చంద్రబాబును సాయం కోరారు. నాడు ట్రైసైకిల్ ఇస్తాను అని హామీ ఇచ్చిన పార్టీ అధినేత లచ్చన్నకు లక్ష రూపాయల విలువైన ట్రై సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ. తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం: ప్రత్తిపాటి



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన విజయవంతం చేసినందుకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు పుల్లారావు పల్నాడు జిల్లా ప్రాంత టిడిపి శ్రేణులకు, నాయకులకు ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చంద్రబాబుకు అన్ని వర్గాల ప్రజలు అడుగడుగునా హర్షధ్వానాలతో స్వాగతం పలికారని, మహిళా మణులు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చారని, ఆయా సమస్యలు చెప్పుకునేందుకు చంద్రబాబు దగ్గరికి రావడం గొప్ప విశేషం అని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ప్రసంగం వినేందుకు అర్ధరాత్రులు దాగా సమయం కేటాయించడం చంద్రబాబుపై అమితమైన ప్రేమ, గౌరవం, నమ్మకం అన్నారు. ముసలివాడని తండ్రి స్థానంలో ఉన్న చంద్రబాబును అవహేళన చేయడం సీఎం జగన్మోహన్ రెడ్డి పరాకాష్టకు నిదర్శనం అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన గెలిచేది టిడిపి ప్రభుత్వమే అన్నారు.

## కొడాలి నాని పై మండిపడ్డ రావి



20 సంవత్సరాలుగా గుడివాడ నియోజకవర్గం అభివృద్ధి చేయలేని కొడాలి నాని ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ పర్యటించటం సిగ్గుచేటు అంటూ రావి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. నేడు శుక్రవారం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి నినాదంతో కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం లో రావి వెంకటేశ్వరరావు పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కొడాలి నాని నాలుగేళ్లలో గుడివాడ పట్టణానికి ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక మూడో వార్డులో వేసిన సిమెంట్ రోడ్లు, కల్వర్టు, ప్రతి ఇంటికి కోళాయి ద్వారా తాగు నీరు అందించింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్నారు. 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగాను. 4 సంవత్సరాలు మంత్రిగా ఉండి ఏమి అభివృద్ధి చేశారు అని సూటిగా ప్రశ్నించారు. పేద ప్రజలకు పెన్షన్ ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావు దక్కుతుందన్నారు. ఈనాడు పెన్షన్ ఇచ్చామని గొప్పలు చెప్పకుంటున్న ప్రభుత్వాన్ని నిలదీశారు.

90శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లు రంగులు వేసుకోని జగనన్న కాలనీ అని చెప్పకోవడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం వస్తుంది ఎవ్వరినీ వదలమన్నారు. పేదలకు కచ్చితంగా ఆ ఇళ్లను ఇస్తామని హామీ ఇచ్చారు.

## ఎంపీ రామ్మోహన్ నాయుడుని కలిసిన విశ్వ హిందూ పరిషత్ సభ్యులు



జిల్లాలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ రామ్మోహన్ నాయుడుని శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా తెలుగు క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. రాబోయే మే నెల 14వ తేదీన హనుమాన్ శోభయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ రామ్మోహన్ నాయుడు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరంగ మధుసూదన్ రావు, రావాడ రాజశేఖర్, ఆచారి, ఉమ, సాయి తారక, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రజనీకాంత్





రజనీకాంత్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ - ఎన్టీఆర్ శతజయంతి వేడుకల అంకురార్పణ సభకు హాజరుకానున్న సూపర్‌స్టార్ రజనీకాంత్

## నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా వెంకటేష్

కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడిగా వెంకటేషును నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. గుడిపల్లి మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు తనకు పార్టీలో పదవి రావడానికి కృషి చేసిన వారందరికీ శుక్రవారం వెంకటేష్ కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## టిడిపిలోకి 10 కుటుంబాలు



ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి ఇన్చార్జ్ మొత్తముల అశోక్ రెడ్డి సమక్షంలో 10 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. టిడిపి ఇన్చార్జ్ ముత్తముల అశోక్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ పాలనలో విపరీతమైన ధరలు పెరిగిపోయాయని ప్రజలు విసిగిపోయారన్నారు. సామాన్యుడి బతకలేని స్థితిలోకి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అందుకే వైసిపిని వీడి టిడిపిలో చేరామన్నారు.

# సంపాదకీయం



## దింపుడు కళ్ళం ఆశలు

జగన్ ప్రభుత్వానికి ఇంకా దింపుడుకళ్లం ఆశలు సన్నగిల్లలేదని, సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలను బట్టి చూస్తే అనిపిస్తోంది. జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ నినాదాలు రాష్ట్రమంతా మారు మోగాలని చెప్పడం దింపుడుకళ్లం ఆశలు కాక మరే మవుతాయి. ఒకసారి బతిమాలితే నమ్మి మోసపోయామని, మరో మరో ఛాన్స్ ఇచ్చే అవకాశమే లేదని ప్రజలంతా అనుకుంటున్నారనే నిజాన్నీ వైసీపీ తప్పకుండా గ్రహించవలసిన అవసరం ఉంది. 52,540 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగినందుకు, 21,750 మంది నిరుద్యోగులు బలవన్మరణాలకు పాల్పడినందుకు, 3,200మంది రైతుల ఉసురుతీసినందుకు జగన్ ని నమ్మి, జగనన్నే మా భవిష్యత్ అనాలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "ప్రజలు జగన్ పై ఎందుకు నమ్మకం పెట్టుకోవాలో సజ్జల చెబితే బావుంటుంది. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు వారి కోసం అమలుచేసిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని రద్దుచేశాడు. ఎన్నికలు సమీ పిస్తున్నాయని అంబేద్కర్ పేరు తీసేసి తనతండ్రి వైఎస్సార్ పేరుతో పథకాన్ని తూతూమంత్రంగా పునరుద్ధరించాడు. పనికిమాలిన మద్యంపాలసీతో తమ పుస్తెలు తెంపుతున్నందుకు జగన్ ని నమ్మాలా? తమ మానప్రాణాలు గాల్లోకలుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నందుకు తాము జగన్‌ని నమ్మాలా? అని ఆడపడుచులు ప్రశ్నిస్తున్నారు. దేశ, విదేశీ ప్రజల ప్రశంసలు అందుకోవాల్సిన మహానగర అమరావతి నిర్మాణాన్ని నిలిపేసినందుకు ప్రజలు జగన్ పై నమ్మకం ఉంచాలా? సొంత బాబాయ్ హత్యకేసు ముద్దాయిలను పట్టుకోలేని చేతగాని సీఎంని ప్రజలు ఎందుకు నమ్మాలి? ఆయనపై ప్రజలు ఎందుకు నమ్మాలని నిలదీస్తున్నారు. సొంతచెల్లి షర్మిల ఏంచెబుతుందో జగన్ కు వినపడుతోందా? తనఅన్న తనను స్వార్థానికి వాడుకొని వదిలేశాడని, అలాంటి వాడిని నమ్మకండి అని ఆమె అంటుంటే, రాష్ట్రప్రజలు మాత్రం మా నమ్మకం నువ్వే జగనన్నా అనాలా? జగన్‌ను ఉద్దేశించి నా భవిష్యత్ నువ్వే నాయనా అని ఆయన తల్లి విజయమ్మ అంటోందా? వివేకాకూతురు డాక్టర్ సునీత జగనన్నే నా భవిష్యత్ అని అంటోందా? జగన్ బావ అనిల్ కుమార్ బైబిల్ ను కూడా విస్మరించి, తనబావను గెలిపించడానికి దేవుడి ఉద్దేశాలకు వ్యతిరేకంగా నడిచారు. ఆయన జగన్ బావే నానమ్మకం అంటున్నాడా? వారెవరూ జగన్ ను నమ్మకపోతే ప్రజలు ఎలా నమ్ముతారు? మానమ్మకం నువ్వే జగనన్నా అని ఎలా అంటామని ప్రశ్నిస్తున్నారు. మాస్కులు అడిగాడన్న అక్కసుతో, తనను ప్రశ్నించారన్న అక్కసుతో మంచి డాక్టర్ సుధాకర్ పిచ్చివాడిగా మార్చి, అతనిచావుకి కారకుడు అయినందుకు జగన్‌ని నమ్మాలా? ఇసుకమాఫియా వల్ల గ్రామాల్లో రోడ్లుపాడవుతున్నాయని ప్రశ్నించినందుకు వరప్రసాద్ అనే దళితయువకుడికి శిరోముండనం చేయించినందుకు దళితులు జగన్ పై నమ్మకం పెట్టుకోవా లా? దళితబిడ్డను గ్యాంగ్ రేప్ చేసి పోలీస్ స్టేషన్ వద్దపడేస్తే, నిందితుల్ని శిక్షించలేని జగన్‌ని దళిత ఆడబిడ్డలు నమ్మాలా? పులివెందులలో దళితమహిళ నాగమ్మను దారుణంగా అత్యాచారం చేసి చంపేస్తే, దుర్మార్గుల్ని శిక్షించలేని జగన్‌ని, మానమ్మకం నువ్వే జగన్ అంటారా? ఓంప్రతాప్ అనే దళితుడు మద్యంఅమ్మకాలతో జగన్ దోచుకుంటున్న తీరుని ప్రశ్నించినందుకు అతన్ని చంపేశారు. రాజధాని దళిత రైతుల చేతులకు బేడీలువేసి, తప్పుడుకేసుల తో వారిని జైళ్లకు పంపినందుకు దళితులు జగన్‌ను నమ్మాలా? అని అంటున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులన్నీ అగమ్యగోచరంగా ఉన్నాయని సాక్షాత్తూ ప్రధానమంత్రే అంటుంటే ఏపీ ప్రజలు మాత్రం మానమ్మకం జగనన్నే అంటారా? ప్రధాని అన్నమాటకు అర్థం జగనే మా దరిద్రం. సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి ప్రజల్ని మోసగించడానికే కొత్త నినాదాలతో ప్రజల్నివంచించడానికి సిద్ధమయ్యారు. మాయామశ్చీంద్ర మాటలుచెప్పడం మాని జగన్, అతనిప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు మంచిపాలన అందిస్తే బావుంటుంది.

# అడ్డం తిరిగిన గొడ్డలి వేటు కథ!

అనగనగా ఒక రాజు. ఆయనకు ఏడుగురు కొడుకులు. వారు వేటకు వెళ్ళి ఏడు చేపలు తెచ్చారు. వాటిని ఎండబెట్టారు. వాటిలో ఒకటి ఎండలేదు. చేపా ! చేపా ! ఎందుకు ఎండలేదంటే, గడ్డిమోపు అడ్డమైందని చెప్పింది. గడ్డిమోపా ఎందుకు అడ్డమొచ్చావంటే, ఆవు నన్ను మేయలేదంటుంది. ఆవు, ఎందుకు మేయలేదంటే, పాలేరు మేపలేదంటుంది. పాలేరా, ఎందుకు మేపలేదంటే, అవ్వ బువ్వ పెట్టలేదంటాడు. అవ్వా, ఎందుకు బువ్వ పెట్టలేదంటే, పిల్లవాడు ఏడుస్తున్నాడంటుంది. పిల్లవాడా, ఎందుకు ఏడుస్తున్నావంటే, చీమ కుట్టిందంటాడు. చీమా, ఎందుకు కుట్టావని అడిగితే, నా బంగారు పుట్టలో వేలు పెడితే కుట్టనా అంటుంది. ఈ కథ తెలుగు వారు అందరికీ తెలుసు. తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు సరదాగా పిల్లలకు చెపుతుంటారు. ఆధ్యాత్మిక కోణంలో చూస్తే దీని సారాంశము భిన్నంగా కనిపిస్తుంది. మనిషి సాధన చేసి సప్త వ్యసనాలలో వేట, జూదము, మద్యపానం, పరుష వాక్కు, కఠిన దండన, దుబారా అన్న ఆరింటిని జయించ వచ్చు. అయితే కామమును జయించుట కష్టము. అజ్ఞానము తొలగనిదే కామము జయింపబడదు. జ్ఞానము కలిగినచో అజ్ఞానము తొలగును. జ్ఞానమును ఒక్క సద్గురువు మాత్రమే అందిపగలడు అంటారు.

ఇప్పుడు వివేకానంద హత్య కేసులో ఇలాంటి మలుపులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. వివేకానంద రెడ్డి గుండె ఎందుకు ఆగిందంటే, గుండె పోటు అన్నారు. ఆ పై కాదు గొడ్డలి వేటు అన్నారు. దీనితో గొడ్డలి ఎలా వచ్చింది, ఎవరు తెచ్చారు, ఎలా తెచ్చారు, ఎందుకు తెచ్చారు,ఎవరు వేటు వేశారు, ఎందుకు వేశారు లాంటి చర్చలు చరుగుతున్నాయి. సిబిఐ విచారణ అనేక మలుపులు తిరిగి చీమల పుట్ట వద్ద ఆగింది. గొడ్డలి వేటు వేసిన చీమ ఎవరు, ఎందుకు వేసింది అన్న మీమాంస అడుగడుగునా వ్యక్తం అవుతున్నది. మొత్తం మీద ఇంటి చీమలే కుట్టాయని అంటే ఇంటి మనుషులే హత్య చేశారని తేలిపోయింది. అధికారం కోసం అని ఒకరు, ఆస్తి కోసం అని మరొకరు సీబీఐ, కోర్టులు, ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడే గొడ్డలి కథ అడ్డం తిరిగింది. హత్య జరిగిన వెంటనే విజయసాయి రెడ్డి గుండె పోటు అంటూ మీడియాకు చెప్పారు. జగన్ మీడియా ప్రచారం కల్పించింది. సాయంత్రానికి గుండెపోటు గొడ్డలి పోటుగా మారింది. దీని వెనక చంద్రబాబు నాయుడు, లోకేష్, ఆదినారాయణ రెడ్డి, బిటెక్ రవి హస్తం ఉందని జగన్, ఆయన అనుచరులు కోడై కూశారు. ప్రజలను కొంత వరకు నమ్మించారు. ఎన్నికల్లో లాభ పడ్డారు.

ఆఖరికి జగన్ ఖర్మ కాలింది.వివేకానంద రెడ్డిని అడ్డు తొలగించుకోవడానికి వై.ఎస్ భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు ఎంపి అవినాష్ రెడ్డి కుట్ర పన్ని హత్య చేయించారని సీబీఐ దర్యాప్తులో తేలింది. అరెస్టుల పర్వం కొనసాగుతున్నది. నిందితుడు గంగి రెడ్డి బెయిలు రద్దయ్యింది. అవినాష్ రెడ్డి అరెస్టు కూడదని, ముందస్తు బెయిలు మంజూరు చేయాలన్న వాదనలు, ప్రతివాదనలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో అస్తి కోసం సునితా రెడ్డి తన తండ్రి వివేకాను అంతమొందించి ఉండవచ్చని అవినాష్ కట్టు కథలు చెపుతున్నారు. దానికి అనుకూల మీడియా తాళం వేస్తున్నది. అయితే జగన్ చెల్లెలు షర్మిల రంగంలోకి దిగి వివేకా ఆస్తులను సునీత పేరు మీదనే రాశారని, అరకొర మిగిలినది ఆమె పిల్లలకు వీలునామా రాశారని చెప్పారు. ఆస్తి అంతా ఆమె పేరు మీద ఉన్నప్పుడు తండ్రిని ఎందుకు చంపుతుందని తర్కం లేవ దీసింది. స్వార్థం కోసం మీడియా దిగజారడం తగదని హెచ్చరించింది. కాగా ఇక్కడ మరొక కథనం కూడా ప్రచారంలో ఉంది.హత్య జరిగిన కొద్ది రోజుల తరువాత వివేకాను ఎందుకు చంప వలసి వచ్చిందని వై.ఎస్ విజయమ్మ భాస్కర్ రెడ్డిని నిలదీసినట్టు చెప్పుకుంటున్నారు. దీనికి భాస్కర్ రెడ్డి జవాబు చెపుతూ గతంలో వివేకానంద రెడ్డి తన సోదరుని చంపారని, ఇప్పుడు తాము దీనికి ప్రతీకారం తీర్చుకున్నామని దురుసుగా సమాధానం చెప్పినట్టు తెలిసింది. ఆ సమయంలో అక్కడే ఉన్న జగన్, ఆయన భార్య భారతి నోరు మెదపకపోవడంతో విజయమ్మ, షర్మిల బాధ పడ్డారని తెలిసింది. ఇక జగన్ తో కలసి ఉండటం మంచిది కాదని హైదరాబాద్ వెళ్ళి పోయారని పులివెందుల వీధుల్లో చెప్పుకుంటున్నారు. అలాగే హత్యకు సూత్ర దారులు జగన్, భారతి అన్న ప్రచారం కూడా ఉంది. విజయమ్మ, షర్మిల లాగా మీడియా ముందుకు వచ్చి వెల్లడిస్తే తప్ప మరిన్ని నిజాలు బయటికి రావంటున్నారు. ఏది ఏమైనా చట్టం ముందు ఎంత పెద్ద వారైనా తల వంచక తప్పదని న్యాయ కోవిదులు అంటున్నారు. ఆకరికి ఈ కుట్ర జగన్ దంపతుల వద్దకు వచ్చి అవుతుందని అంటున్నారు.ఇప్పుడు జగన్ వర్గం డామిట్ కథ అడ్డం తిరిగిందని ఆందోళన చెందుతున్నారు.



డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,
రాష్ట్ర అధికార ప్రతినిధి

## లోకేశ్ "యువగళం" పాదయాత్ర ఏపీ రాజకీయాల్లో గేమ్ చేంజర్ కానుందా?

టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ ఏడాది జనవరి 27న కుప్పంలో ప్రారంభించిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాల్లో గేమ్ చేంజర్ కానున్నదని అవును పాదయాత్ర వల్ల రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సానుకూల వాతావరణం ఏర్పడుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 400రోజులపాటు 4000 కిలోమీటర్లు సాగే పాదయాత్ర ఉమ్మడి చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో పూర్తి చేసుకుని కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది. ఏప్రిల్ 21 నాటికి 1000 కిలోమీటర్లు మైలురాయిని దాటి మహోద్యమంలా సాగుతోంది. వైకాపా తన అడ్డాగా భావించే రాయలసీమ ప్రాంతంలో ప్రజానీకం మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా దారి పొడవునా బారులు తీరుతూ యువ నేతకు నీరాజనం పడుతున్నారు. వివిధ వర్గాల ప్రజలు నారా లోకేశ్ కు సమస్యలను ఏకరువు పెడుతూ వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, రైతులు, మహిళలు, చేనేత కార్మికులు, నిరుద్యోగులు ఇలా పలు సంఘాల వారితో లోకేశ్ ముఖాముఖి సమావేశాల్లో పాల్గొని వారి సమస్యలను సావధానంగా వింటూ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ సాగుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక బహిరంగ సభ నిర్వహిస్తూ, నియోజకవర్గాల ఎమ్మెల్యేల పనితీరును, అవినీతిని ఎత్తిచూపుతూ ఎండగడుతున్నారు.

- డాక్టర్.డి.శ్రీనివాస మూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి -

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేశ్ పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు. చంద్రబాబును సీఎం చేయడానికి కష్టపడదాం. - తిక్కారెడ్డి

## 'పిడికెడు ఆత్మగౌరవం కోసం' వాల్ పోస్టర్ విడుదల





బహుజన ఆత్మగౌరవ సమితి తలపెట్టిన పిడికెడు ఆత్మగౌరవం కోసం' అనే కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్‌ను, పాంప్లెట్‌ను టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో దళిత, గిరిజన, ముస్లిం మైనార్టీ వర్గాలకు జరుగుతున్న నష్టం, వేధింపులపై బహుజన ఆత్మగౌరవ సమితి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోతుల బాలకోటయ్య రూపొందించిన వాల్ పోస్టర్లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షిబ్లీ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీ అధినేతనారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. దళితుల స్వరం వినిపించడం కోసం బాలకోటయ్య చేస్తున్న పోరాటాన్ని చంద్రబాబు నాయుడు అభినందించారు.

## సహకారం రంగంలో అతి పెద్ద రంగం డెయిరీ: ధూళిపాళ్ల



సహకారం రంగంలో అతిపెద్ద రంగం డెయిరీ అని ధూళిపాళ్ల నరేంద్ర సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాల సహకారంతో దశాబ్దాలుగా మనుగడలో ఉన్న డెయిరీ రంగాన్ని నిర్వీర్యం చేసి స్వలాభం కోసం గుజరాత్ నుండి అమూల్ ను తెచ్చి 3వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులు, రాయితీలు కట్టబెట్టి అమూల్ కి తానే బ్రాండ్ అంబాసిడర్ గా మారి వాటాల లబ్ధి పొందుతున్న జగన్ రాష్ట్ర డెయిరీల కోసం కనీసం 3 కోట్లు అయినా ఎందుకు సహకారం అందించలేదో చెప్పాలని సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



## రజకుల సమస్య పరిష్కరిస్తాం: జేసీ

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఏటిగడ్డ ప్రాంతంలో పర్యటించారు. పెన్నా నది సమీపంలో రజకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నదిలో రజకులకు వేసిన బోర్లు పనిచేయకపోవడం వల్ల మురుగునీటిలో బట్టలు ఉతుకుతున్న విషయం గమనించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంటనే స్పందించి బోరు ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞత సభ ఎందుకు



ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతా సభ ఎందుకు నిర్వహిస్తున్నారో అర్థం కావడంలేదని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పుటూరి బాలగురుస్వామి ప్రశ్నించారు.

శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చినందుకా? టీ. టీ. డి. బోర్డు మెంబర్షిప్ ఇచ్చినందుకా? 45 సంవత్సరాలకు పెన్షన్ ఇచ్చినందుకా? రాష్ట్రంలో 2 లక్షల వరకు సెలూన్స్ ఉంటే ఆరాకొరా షాపులకు కరెంట్ ఇచ్చినందుకా? 15 నుండి 20శాతం చేదోడు పథకము ఇచ్చినందుకా? కార్పోరేషన్ కు నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపినందుకా? గత పాలకవర్గములో ఉన్న కనకదుర్గమ్మ ఆలయం, ద్వారకా తిరుమల ఆలయంలో బోర్డు మెంబర్ను తొలగించినందుకా? దేవాలయాల్లో పనిచేసే క్షురకులకు ఉద్యోగ భద్రత కల్పించినందుకా? కనీస వేతనం రూ. 20, 000 చేస్తున్నామని చెప్పి, లోప భూయిష్టంగా జిఓ. ఇచ్చినందుకా? అని ప్రశ్నించారు.

ప్రభుత్వం ఇచ్చిన జి. ఓ. లో ఇ. ఓ. కనుసన్నలలో మా వాళ్ళచేత వెట్టిచాకిరీ చేయించడానికా? వంశపారంపర్యంగా చేస్తున్న దేవాలయాలలో 65 సంవత్సరములకే రిటైర్ అయినవారి స్థానంలో వారి కుటుంబానికి స్థానం కల్పించినందుకా? ఏ క్షురకుడైనా చనిపోతే, లేదా ఆరోగ్యం సహకరించకపోతే అతని కుటుంబ సభ్యులలో ఒకరికి ఆ ఉద్యోగమును ఇచ్చేది లేనిది తెలుపనందుకా? మీకు పదవులిచ్చి, జీతాలు ఇస్తున్నందుకు కార్పోరేషన్ లో ఉండే వారు కులానికి సేవచేసే విధంగా పనిచేయండని, ఇకనైనా ప్రభుత్వానికి మీ భజన మానుకుని ఇచ్చిన హామీలు అమలు జరిపేందుకు కృషిచేయాలని డిమాండ్ చేస్తున్నానని ఆయన తెలిపారు.

## మత్స్యకార సంక్షేమంపై పోలంరెడ్డి దినేష్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్



తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు శాసనసభ్యులు గా పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఉన్న సమయంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో రెండు మండలాల్లో అనేక కార్యక్రమాలను చేపట్టామని, అందులో ముఖ్యంగా 14 కోట్ల నిధులతో 7 తుఫాన్ షెల్టర్లు నిర్మించామని తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు.

విడవలూరు మండలం రామచంద్రాపురం పాతురులో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నిర్మించిన తుఫాన్ షెల్టర్ వద్ద సెల్ఫీ తీసుకుని ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి చర్చ కోసం ఛాలెంజ్ చేశారు. మొట్టమొదటి సారిగా మత్స్యకార పించేన్లు ఏర్పాటు చేయాలని అసెంబ్లీ లో అడిగిన శాసన సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అయితే మంజూరు చేసింది నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. వేట నిషేధం సమయంలో అందరికీ బృతి, సాంకేతిక పరికరాలు, వలలు, బోట్లు, డీజిల్ సబ్సిడీ, వ్యాపారం కోసం వాహనాలు, సబ్సిడీ లోన్లు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు. ఈ నాలుగేళ్ల పాలనలో ప్రసన్న కుమార్ రెడ్డి ఎన్ని తుఫాన్ షెల్టర్లు కట్టించారు. ఎంతమందికి లోన్లు ఇచ్చారు, ఎక్కడైనా సాంకేతిక పరికరాలు, వలలు ఎన్ని ఇచ్చారో తెలిపే దమ్ము ఉందా అని సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మరో అభివృద్ధి కార్యక్రమం వద్ద సెల్ఫి ఛాలెంజ్ తో కలుసుకుందామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, పార్లమెంట్ మత్స్యకార ఉపాధ్యక్షుడు ఆవుల రవీంద్ర, నియోజకవర్గ మత్స్యకార అధ్యక్షుడు ఆవుల రవీంద్ర బాబు, నరేష్, శీనయ్య, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్ని బాబు, మండల పార్టీ కార్యదర్శి ఆవుల రామ చంద్రయ్య, పార్లమెంట్ మత్స్యకార కమిటీ కార్యదర్శి రంగాంగారి వెంకటేశ్వర్లు, కొండూరు పోలయ్య, నరసింహ, మాజీ సర్పంచ్ ప్రబాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలవలసలో 'ఇదేం ఖర్మ'

ఆమదాలవలస మున్సిపాలిటీ 16వ వార్డు డాబాలావారి వీధి మరియు 18 వ వార్డ్ బొడ్డేపల్లి పేట లో ఇదేమి కర్మ మన రాష్ట్రనికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మాజీ విప్ కూన. రవికుమార్ పాల్గొన్నారు. వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. జగన్ అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సిఎం చేయాలని, టిడిపి అధికారంలోకి రావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మున్సిపాలిటి అధ్యక్షులు మురళీ, టిడిపి నేతలకు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

"భార్య ... భర్తను ఎలా మార్చగలదో చూడండి. నేను నా భర్తను వ్యాపారవేత్తగా మార్చాను. నా కుమార్తె తన భర్తను బ్రిటన్ ప్రధానమంత్రిని చేసింది" పలు అనాథాశ్రమాలను నెలకొల్పాను. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నాను. కర్ణాటకలోని పాఠశాలలకు గ్రంథాలయ వసతులు కల్పించాను. - సుధామూర్తి



# జైరాం రమేశ్‌పై ఉల్లంఘన నోటీసు

## ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేసిన ధంఖర్... బిజెపి సభ్యుడు సుధాన్శు త్రివేది ఫిర్యాదు

న్యూఢిల్లీ - కాంగ్రెస్ చీఫ్ విప్ జైరాం రమేశ్‌పై చేసిన వ్యాఖ్యలపై అధికార ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ బీజేపీ ఎంపీ చేసిన ఫిర్యాదును రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధంఖర్ ప్రివిలేజెస్ కమిటీకి పంపారు. రాజ్యసభ ఛైర్మన్‌పై అగౌరవంగా వ్యాఖ్యలు చేసి, పక్షపాతంగా వ్యవహరించినందుకు రమేశ్‌పై బీజేపీ ఎంపీ సుధాన్శు త్రివేది ఫిర్యాదు చేశారు. రమేశ్, పార్లమెంట్ చివరి బడ్జెట్ సెషన్‌లో ఛైర్మన్ అధికార యంత్రాంగానికి 'చీర్‌లీడర్' కాకూడదని, ప్రతిపక్షాలను కూడా వినాలని అన్నారు. అదానీ ఇష్యూపై జెపిసి విచారణకు డిమాండ్‌పై విపక్షాల కోలాహలం నేపథ్యంలో బడ్జెట్ సెషన్‌లో పదేపదే అంతరాయాలు ఎదురయ్యాయి. కార్యకలాపాల నిర్వహణలో గణనీయమైన చేయడంలో ంగా రాజ్యసభ విఫలమైంది. రాజ్యసభ సెక్రటేరియట్ అధికారిక కమ్యూనికేషన్‌లో 'రాజ్యసభ ప్రత్యేకాధికారాల కమిటీకి ప్రత్యేకాధికారాల' గురించి చర్యను ధ్రువీకరించింది. రాష్ట్రాల మండలి (రాజ్యసభ)లో ప్రొసీజర్ అండ్ కండక్ట్ ఆఫ్ బిజినెస్ రూల్స్ 203 ప్రకారం ఛైర్మన్ ఫిర్యాదు నుంచి ఉత్పన్నమయ్యే అధికార ఉల్లంఘనకు సంబంధించిన ప్రశ్నను సూచించినట్లు సభ్యులకు సమాచారం అందించారు.



రాజ్యసభ ఛైర్మన్‌పై నిరంతరం ఉద్దేశపూర్వకంగా అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం, పరిశీలన, దర్యాప్తు కోసం సుధాంశు త్రివేది అందించిన నోటీసును ప్రివిలేజ్ కమిటీకి ఛైర్మన్ పంపారని రాజ్యసభ సెక్రటేరియట్ కమ్యూనికేషన్ తెలిపింది. అధికార బిజెపికి చెందిన మరో సభ్యుడు కూడా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిపై ఇదే విధమైన కారణాలపై కుర్చీని అగౌరవపరిచారని ఫిర్యాదు చేశారు. అయితే ఛైర్మన్ దానిపై ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వర్గాలు తెలిపాయి.

## చైనా జాతీయుల ఆన్‌లైన్ విద్యా కంపెనీలో ఈడీ సోదాలు

న్యూఢిల్లీ - ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) నిబంధనల ప్రకారం, బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న పీజియన్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుసంధానించిన రెండు ప్రాంగణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. సంస్థ పూర్తిగా చైనా జాతీయుల యాజమాన్యంలో ఉందని, మార్కెటింగ్ ఖర్చుల రూపంలో సుమారు 82 కోట్లరూపాయలను చైనాకు పంపించిందని ఏజెన్సీ ఆరోపించింది.

## నాలుగు హైకోర్టులకు న్యాయమూర్తుల నియామకం



న్యూఢిల్లీ - దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు హైకోర్టులకు న్యాయమూర్తులను నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఢిల్లీ హైకోర్టు సహా నాలుగు హైకోర్టుల్లో 11 మంది జ్యుడీషియల్ అధికారులు, ఇద్దరు న్యాయవాదులు అదనపు న్యాయమూర్తులు, న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు. ఈ నియామకాలు జరిగిన ఇతర మూడు హైకోర్టులు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్.

## బాదల్‌పై ఆరోపణలు కొట్టివేత



న్యూఢిల్లీ - పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) అధినేత ప్రకాష్ సింగ్ బాదల్ మరణించిన రెండు రోజుల తర్వాత ఆయనపై మోసం, ఫోర్జరీ ఆరోపణలను సుప్రీంకోర్టు శుక్రవారం రద్దు చేసింది. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం, పంజాబ్‌లోని హెూషియార్‌పూర్ కోర్టులో బాదల్, అతని కుమారుడు, ఎస్ఏడీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్‌లు 'చట్ట ప్రక్రియ దుర్వినియోగం' సంబంధించి మొత్తం ప్రొసీడింగ్‌లను రద్దుచేసింది.

## మణిపూర్ సీఎం వేదికకు నిప్పు

### 144వ సెక్షన్, ఇంటర్నెట్ సస్పెన్షన్, ఆదివాసీ తెగ ఫోరం ఆందోళన



మణిపూర్ ముఖ్యమంత్రి పర్యటనకు ముందు ఆయన కార్యక్రమ వేదికకు నిప్పు పెట్టారు. చురచంద్‌పూర్‌లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బంద్‌కు ఆదివాసీ తెగ నాయకుల ఫోరం పిలుపునివ్వడంతో మూకుమ్మడి దాడి జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం బీరెన్ సింగ్ ప్రారంభించబోయే న్యూ లమ్కాలోని పీటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆందోళన చెందిన గుంపులు పాక్షికంగా తగలబెట్టారు. చురచంద్‌పూర్ జిల్లాలోని న్యూ లంకాలో ఒక కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ హాజరు కావాల్సిన వేదికను జనం ధ్వంసం చేసి, నిప్పు పెట్టారు. స్థానిక పోలీసులు వెంటనే చర్యకు దిగారు గుంపును చెదరగొట్టారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందు జరిగిన హింసాకాండ కారణంగా చురచంద్‌పూర్‌లో పెద్ద సమావేశాలు నిషేధించారు. మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంతో పాటు, సద్భావన మండప్‌లో స్థానికుడు నిర్వహించే మరో కార్యక్రమానికి కూడా బీరెన్ హాజరుకానున్నారు.

## జేడీ(యూ) సీనియర్ కైలాష్ మహతో హత్య

కతిహార్ - జేడీ(యూ) సీనియర్ నాయకుడు కైలాష్ మహతోను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. కతిహార్ బరారీ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని దుండగులు మహతోపై పలుసార్లు కాల్పులు జరిపారు. కైలాష్ పొట్ట, తలపై బుల్లెట్ గాయాలవడంతో మరణించారు. ఆయన వయసు 70 సంవత్సరాలు. భూ వివాదమే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు కైలాష్ కొన్ని రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను త్వరలో పట్టుకుంటామని కటిహార్ పోలీసు అధికారి ఓం ప్రకాష్ చెప్పారు.

## సూరజ్ పంచోలి నిర్దోషి



ముంబై - బాలీవుడ్ నటుడు సూరజ్ పంచోలీని ముంబైలో జరిగిన నటి జియాఖాన్ ఆత్మహత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. నటి జియాఖాన్ ఆత్మహత్యకు ప్రేరేపించారనే ఆరోపణల నుంచి సూరజ్ పంచోలీని ముంబై కోర్టు శుక్రవారం నిర్దోషిగా ప్రకటించింది. బాలీవుడ్ నటి జియా ఖాన్ ఆత్మహత్య చేసుకుని దాదాపు పదేళ్ల తర్వాత సీబీఐ ప్రత్యేక కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఆమె మాజీ ప్రియుడు, సినీ నటుడు సూరజ్ పంచోలిపై అభియోగాలు మోపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో ఛార్జ్ షీట్

న్యూఢిల్లీ - ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. కుంభకోణంలో మూడో అదనపు ఛార్జ్ షీట్‌ను ఈడీ దాఖలు చేసింది. అరుణ్ రామచంద్రన్ పిళ్లై, అమన్ సింగ్ ధాల్‌పై ఛార్జ్ మూడో చార్జ్ షీట్‌లో అభియోగాలు మోపింది. మద్యం విధానంలో అక్రమాలు, మనీ లాండరింగ్ వ్యవహారాలకు సంబంధించి అభియోగాలు మోపింది. ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగ్ పాల్ ఎదుట ఈడీ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మట్ట చార్జిషీట్ దాఖలు చేశారు.

## స్టైయిపెండ్‌పై నేషనల్ మెడికల్ కమిషన్ సర్వే




న్యూఢిల్లీ -దేశంలోని సెల్ఫ్-ఫైనాన్స్ లేదా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) మెడికల్ ఇంటర్న్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) మెడికల్ స్టూడెంట్‌లకు చెల్లించే స్టైయిపెండ్ మొత్తాన్ని తెలుసుకోవడానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) సర్వే ప్రారంభించింది. 2023 ఫిబ్రవరి 24 నాటి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఉత్తర్వుకు అనుగుణంగా చొరవ తీసుకుంటున్నట్లు గురువారం జారీ చేసిన లేఖలో పేర్కొంది. ఇందులో నిర్ధారించడానికి అన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీలను కవర్ చేస్తూ సర్వే నిర్వహించాలని ఎన్ఎంసిని కోరింది యుజి, పిజి ఇంటర్న్‌లకు స్టైయిపెండ్ నిర్దేశిత రేట్లకు అనుగుణంగా చెల్లిస్తున్నారో లేదో తనిఖీ చేయనున్నారు. ఆన్‌లైన్ సర్వేలో భాగంగా గూగుల్ ఫారమ్‌ను నింపిన విద్యార్థి పేర్లు, ఇతర వివరాలు గోప్యంగా ఉంచుతారు. సంబంధిత మెడికల్ కాలేజీ యాజమాన్యం సహా ఎవరితోనూ ఆ వివరాలు పంచుకోరు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రధాని షెహబాజ్ షరీఫ్, అంతర్గత వ్యవహారాల మంత్రి రాణా సనావుల్లా, ఐఎస్ఐ ఉన్నతాధికారి మేజర్ జనరల్ ఫైసల్ నసీర్ నా హత్యకు పథకం పన్నారు. 'గత ఏడాది నవంబర్‌లో పంజాబ్‌లో నాపై హత్యాయత్నం జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్‌లో పేర్లున్నాయి'. - ఇమ్రాన్ ఖాన్



# ఖలిస్తాన్‌కు బ్రిటిష్ సిక్కులు దూరం!

**యు.కె. స్వతంత్ర నివేదిక స్పష్టీకరణ.... పక్షపాత జాతీయ ఉద్యమాలపై అప్రమత్తత అవసరం**

లండన్ - బ్రిటీష్ సిక్కు సమాజంలో పెరుగుతున్న ఖలిస్తాన్ అనుకూల తీవ్రవాదుల ప్రభావంపై యు.కె. మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ నియమించిన స్వతంత్ర నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఖలిస్తానీ తీవ్రవాదంపై దర్యాప్తు చేయాలని ఒక స్వతంత్ర నివేదిక యు.కె ప్రభుత్వాన్ని సూచించింది. హిందూ జాతీయవాదం నేపథ్యంలో బ్రిటీష్ సమాజంలో పక్షపాతాన్ని ప్రేరేపించే జాతీయవాద ఉద్యమాలపై యు.కె. ప్రభుత్వం 'జాగ్రత్త'గా ఉండాలని నివేదిక పేర్కొంది. బోరిస్ జాన్సన్ చేత నియామకమైన ఒక స్వతంత్ర నివేదిక బ్లూమ్ రివ్యూ, ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని, తీవ్రవాద భావజాలానికి మద్దతు ఇవ్వని యు.కె.లోని చాలా మంది సిక్కులను రక్షించాలని రిషి సునాక్ ప్రభుత్వాన్ని కోరింది. సమస్యను పరిష్కరించాల్సిన సమయపాలనపై నివేదిక నొక్కి చెప్పింది. యు.కె.లోని సిక్కు సంఘాలు ఖలిస్తానీ అంశాలతో బలవంతం, బెదిరింపులను ఎదుర్కొంటున్నాయని నివేదిక పేర్కొంది.. ఈ ఖలిస్థాన్ అనుకూల సమూహాలు తమ ప్రభావాన్ని కృత్రిమంగా పెంచి, మానవ హక్కుల క్రియాశీలత ముసుగులో రాజకీయ సంస్థలపై లాబీయింగ్ చేయడం ద్వారా అసమాన దృష్టిని



ఆకర్షిస్తాయని నివేదిక పేర్కొంది. సిక్కు తీవ్రవాద కార్యకలాపాలపై మరింత 'సూక్ష్మ, సమగ్ర' అవగాహనను పెంపొందించుకోవాలని సూచించింది. 'ఇండిపెండెంట్ ఫెయిత్ ఎంగేజ్‌మెంట్' సలహాదారు కోలిన్ బ్లూమ్ నిర్వహించిన ఒక స్వతంత్ర నివేదిక బ్లూమ్ రివ్యూ, ఖలిస్తానీ వేర్పాటువాదుల భావజాలం సిక్కు విశ్వాస ప్రాథమిక సిద్ధాంతాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. వార్తా నివేదిక ప్రకారం, ఖలిస్థాన్ అనుకూల గ్రూపుల చర్యలు సిక్కు విశ్వాసం.

నమ్మకాల ప్రకారం లేని చట్టబద్ధత పేరుతో తప్పుడు చిత్రాన్ని సృష్టిస్తాయి. ఖల్సా వోక్స్ నివేదిక ప్రకారం, ఖలిస్తానీ వేర్పాటువాదులు చాలా బ్రిటీష్ సిక్కు సంఘాల అభిప్రాయాలకు ప్రాతినిధ్యం వహించడం లేదని అర్థం చేసుకోవడం ముఖ్యమని నివేదిక స్పష్టంచేసింది. ఈ తీవ్రవాద గ్రూపులు సిక్కు సంఘాలపై సృష్టించే ప్రతికూల ప్రభావాన్ని బ్లూమ్ రివ్యూ హైలైట్ చేసింది. ఖల్సా వోక్స్ వార్తా నివేదిక ప్రకారం, యు.కె. ప్రభుత్వం హానికరమైన తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి, పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని బ్లూమ్ రివ్యూ నొక్కి చెప్పింది. యు.కె.లో వేర్పాటువాద ఎజెండాకు ఆజ్యం పోసే వ్యక్తులు మరియు సంస్థలను నివేదిక గుర్తించింది.

చాలామంది బ్రిటీష్ సిక్కులు ఖలిస్తానీ అనుకూల గ్రూపులు ఉపయోగించే బెదిరింపు, విధ్వంసక మార్గాలను సిక్కు విశ్వాస ప్రాథమిక సిద్ధాంతాలకు పరాయివిగా భావిస్తున్నారని బ్లూమ్ రివ్యూ పేర్కొంది. బ్రిటన్‌లోని సిక్కుల భద్రత, శ్రేయస్సును నిర్ధారించడానికి, భారత్‌తో సంబంధాలను కొనసాగించడానికి ప్రధాన స్రవంతి సిక్కు సంఘాలు, తీవ్రవాద అంశాల మధ్య ఉన్న భేదాన్ని గ్రహించాలని ప్రాముఖ్యతను నివేదిక నొక్కి చెప్పింది.

## కెన్యా మరో ఫాదర్‌పై 'ఘాతుక' ఆరోపణలు



మొంబాసా - మరో కెన్యా పాస్టర్ 'తన అనుచరులను సామూహిక హత్య' చేశారని ఆరోపణలు వెలువడుతున్నాయి. సంబంధిత ఫాదర్ ప్రాంగణంలో ఉన్న 100 మందిని తక్షణం బయటకు పంపించేశారు. దేశంలోని అత్యున్నత స్థాయి మరో పాస్టరను కూడా పాస్టరస మెకంజీ మాదిరిగానే తన అనుచరులను సామూహిక హత్యలకు పాల్పడ్డారనే వార్త ప్రపంచవాసుల్ని విస్తుగొలుపుతోంది. ఈ ఆరోపణలపై న్యూ లైఫ్ ప్రేయర్ సెంటర్ చర్చి అధిపతి ఎజెకిల్ ఒడెరోను గురువారం అరెస్టు చేశారు. ఈ విషయాన్ని కెన్యా అంతర్గత మంత్రి కితురే కిండికి ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రైవ్‌పై రష్యా క్రూయిజ్ క్షిపణుల దాడులు



క్రైవ్ - రష్యా శుక్రవారం తెల్లవారుజామున క్రైవ్, ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాలపై డజనుకు పైగా క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. తూర్పు నగరంలో కనీసం ఇద్దరు వ్యక్తులు మరణించారు. సెంట్రల్ ఉక్రెయిన్‌లోని నివాస భవనంపై దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. వ్లాదిమిర్ పుతిన్ దండయాత్రను నిరోధించేందుకు మరిన్ని ఆయుధాలను కోరుతూ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ యూరోపియన్ రాజధానుల పర్యటనను పూర్తి చేసిన తర్వాత రష్యా ఈ ఏడాది ఉక్రెయిన్‌పై అతిపెద్ద క్షిపణి దాడులను ప్రారంభించింది. రెండు రష్యన్ క్రూయిజ్ క్షిపణులు గగనతలంలోకి ప్రవేశించాయని ఉక్రెయిన్ టాప్ కమాండర్ చేసిన వాదనకు వ్యతిరేకంగా రొమేనియా వెనక్కి నెట్టింది. అయితే మోల్డోవా తన భూభాగం మీదుగా ప్రక్షేపకాలు దాటిన తర్వాత రష్యా రాయబారిని పిలిచింది.

## భారత చమురు ట్యాంకర్ నిలిపివేత

దుబాయ్ - ఇరాన్ నావికాదళం టెహ్రాన్ అణు కార్యక్రమంపై విస్తృత ఉద్రిక్తతల మధ్య శుక్రవారం గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో 24 మంది భారతీయ సిబ్బందితో యుఎస్‌కు బయలుదేరిన మార్షల్ ఐలాండ్స్-ఫ్లాగ్డ్ ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకుంది. టెహ్రాన్ అణు కార్యక్రమంపై విస్తృత ఉద్రిక్తతల మధ్య 24 మంది భారతీయ సిబ్బందితో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్ నావికాదళం గురువారం అమెరికాకు బయలుదేరిన మార్షల్ ఐలాండ్స్-ఫ్లాగ్డ్ ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకుంది. యుఎస్ నేవీ మిడ్ ఈస్ట్ ఆధారిత 5వ ఫ్లీట్ ఈ నౌకను అడ్వాంటేజ్ స్వీట్‌గా గుర్తించింది. మెరీన్.కామ్ నుంచి నౌకకు సంబంధించిన ఉపగ్రహ ట్రాకింగ్ డేటా గురువారం మధ్యాహ్నం ఒమన్ రాజధాని మస్కట్‌కు ఉత్తరాన ఒమన్ గల్ఫ్‌లో చూపబడింది.



అది హ్యూస్టన్‌కు వెళ్తోంది. అడ్వాంటేజ్ స్వీట్ మధ్యాహ్నం 1:15 గంటలకు డిస్ట్రెస్ కాల్‌ని జారీ చేసింది. అంతర్జాతీయ జలాల్లో ఉన్నప్పుడు ఇరాన్ ఓడను స్వాధీనం చేసుకున్నట్లు నేవీ తెలిపింది. ఇరాన్ చర్యలు అంతర్జాతీయ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని, ప్రాంతీయ భద్రత, స్థిరత్వానికి విఘాతం కలిగిస్తాయని 5వ ఫ్లీట్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇరాన్ తక్షణమే చమురు ట్యాంకర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

## 50 మందికి పైగా కేబుల్ ఆపరేటర్లపై చర్యలు

లాహోర్ - భారత ఛానెళ్ల, కంటెంట్‌ను చట్టవిరుద్ధంగా ప్రసారం చేసినందుకు దేశవ్యాప్తంగా 50 మందికి పైగా కేబుల్ ఆపరేటర్లపై పాకిస్తాన్ ఎలక్ట్రానిక్ మీడియా వాచ్‌డాగ్ గురువారం చర్య తీసుకుంది. వారి పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. లాహోర్, ముల్తాన్, ఫైసలాబాద్, సర్గోధా, గుజ్రాన్‌వాలా, కరాచీ, హైదరాబాద్‌ల్లో గత కొన్ని రోజులుగా కేబుల్ ఆపరేటర్లపై చర్యలు తీసుకున్నట్లు పాకిస్తాన్ ఎన్నికల మీడియా నియంత్రణ అథారిటీ తెలిపింది.

## రెండు యుఎస్ ఆర్మీ ఛాపర్స్ క్రాష్



అలాస్కా - యుఎస్ ఆర్మీకి చెందిన రెండు శిక్షణ హెలికాప్టర్లు అలస్కాలో కూలిపోయాయి. ఒక్కొక్కటి ఇద్దరు వ్యక్తులతో ప్రయాణిస్తున్నాయి. ఈ ఏడాది రాష్ట్రంలో సైనిక హెలికాప్టర్లకు సంబంధించిన రెండవ ప్రమాదం ఇది. ఒక్కో హెలికాప్టర్‌లో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నట్లు అమెరికా సైన్యం అలస్కా ప్రతినిధి జాన్ పెన్నెల్ తెలిపారు. వాటిల్లో ప్రయాణిస్తున్న నలుగురి విషయం తెలియరాలేదు. అలాస్కాలోని హీలీకి సమీపంలో ఉన్న క్రాష్ సైట్‌లో కనిపించారని యుఎస్ ఆర్మీ అలాస్కా నుంచి ఒక ప్రకటన తెలిపింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



లెమన్‌గ్రాస్ టీని తాగడం వల్ల ఒత్తిడిని తగ్గిస్తుంది. నిజానికి లెమన్‌గ్రాస్‌ను వాసన చూడడం చాలా మంచిది. ఇది ఆందోళన, ఒత్తిడి, నిరాశ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

లెమన్ గ్రాస్ అంటే నిమ్మగడ్డి. వీటికి నిమ్మచెట్లతో ఎలాంటి సంబంధం లేదు. మంచి సువాసన గల ఈ మొక్కలతో అందం నుంచి ఆరోగ్యం దాకా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని సూప్‌లు, కూరలు, టీలలో ఉపయోగిస్తుంటారు. ఇవి సన్నగా ఉండి.. ఏ ప్రాంతంలోనైనా మొలుస్తుంటాయి. ఇవి ఎక్కువగా భూటాన్ దేశంలో పండిస్తుంటారు. అయితే కరోనా తర్వాత వీటి వినియోగం విరివిగా పెరిగింది. ప్రజలు ప్రకృతిసిద్ధమైన వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారు.



# నిమ్మగడ్డి సాగుతో లాభాల సిరులు!



నిమ్మగడ్డి ఉష్ణ మండలంలో పెరిగి మొక్క. తేమతో కూడి న వేడి, సూర్యరశ్మి ఉన్న ప్రదేశంలో బాగా పెరుగుతుంది. వర్షపాతం వార్షికంగా 200-250 సెం.మీ. ఉండాలి. వర్షపాతం తక్కువ గల ప్రాంతాలలో నీటి తడులతో సాగు చేయడానికి అనుకూలం. రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో నీటి వసతి కింద సాగు చేయవచ్చు. ఎత్తైన కొండ ప్రాంతాల లో, సంవత్సరం పొడవునా వర్షపాతం ఉన్న ప్రాంతాలలో వర్షాధారంగా కూడా సాగు చేయవచ్చు. నిమ్మగడ్డిని వివిధ రకాల నేలల్లో సాగు చేయవచ్చు. బలమైన ఎర్రగరపు నేల ల నుంచి బలహీనమైన ఇసుక నేలల్లోనూ సాగు చేయవచ్చు. నీళ్లు ఎక్కువ కాలం నిలిచి ఉంటే తట్టుకోలేదు. క్షార భూములలో కూడా నిమ్మగడ్డి పెరుగుతుంది.



## నేల తయారీ, నాటుట

నిమ్మగడ్డి ఒకసారి నాటిన తరువాత 4-5 సంవత్సరాలు భూమిలో ఉంటుంది. కాబట్టి భూమిని బాగా లోతుగా పలుమార్లు ఇరువైపుల దున్ని బాగా తయారుచేసుకోవాలి. నిమ్మగడ్డి పెంచాలని ఇప్పటికే నిర్ణయించుకున్న వాళ్లు ముందస్తుగా నాణ్యమైన పిలకలను ఎంపిక చేసుకోవాలి. డిసెంబర్ చివరి నాటికి విత్తుకోవడానికి సిద్ధం చేసుకోవా లి. భూమిని బాగా తయారుచేసిన తరువాత పొడవు వెడల్పుతో మడులను చేసుకొని నాటుకోవాలి. బోదెలు తయారుచేసుకొని బోదెలపై నాటు పద్ధతిని కూడా అవలంబించవచ్చు. వానకాలంలో అధిక వానలు ఉన్నప్పుడు మురుగు నీరు పోయే ఏర్పా చేయాలి. పిలకలు భూమిలో నాటగానే మొక్కలు పడిపోకుండా మొక్కల మొదళ్ళలో మట్టిని ఎగదోసి గట్టిగా నొక్కాలి. బాగా ఎదిగిన ఆరోగ్యవంతమైన తోటల నుంచి పిలకలను సేకరించాలి. బాగా ఎదిగిన మొక్కల నుంచి 100-150 పిలకలు లభిస్తాయి. ఒక ఎకరా పొలంలో నాటడానికి 15000 పిలకలు అవసరం. నాటే సమయంలో భూమిలో పదును ఉండాలి. నాటిన తరువాత తక్కువ మోతాదులో నీటి తడి ఇవ్వాలి.

## ఎరువుల యాజమాన్యం

తక్కువ సారవంతమైన భూములలో సేంద్రియ ఎరువుల ను విరివిగా వాడాలి. దీనివల్ల ఉపయోగకరంగా ఉంటుం ది. ఆఖరిదుక్కిలో నాలుగు టన్నుల పశువుల ఎరువు, 40 కిలోల యూరియా, 100 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 40 కిలోల యూరియాను రెండు దఫాలుగా వేసుకోవాలి. మొదటి కోత కోసిన వెంటనే, ఆ తరువాత 30-45 రోజు ల తరువాత భూమి సారాన్ని బట్టి ఎరువుల మోతాదు మార్చవచ్చు. సూక్ష్మపోషకాల ప్రభావం గడ్డి దిగుబడి సుగంధ తైలము దిగుబడిపై ఉన్నట్లుగా పరిశోధనలలో తేలింది. పిలకలు నాటిన వెంటనే నీరు కట్టాలి. తరువాత రెండు నుంచి మూడు రోజులకొకసారి క్రమం తప్పకుండా నెల రోజుల వరకు నీరు కట్టాలి. నిలదొక్కుకొని పెరుగటం ప్రారంభమవుతుంది. ఆ తరువాత వాతావరణం, నేల స్వభావాన్ని బట్టి 10-15 రోజుల వ్యవధిలో నీటి తడులు ఇవ్వాలి.

## పంటకోత

మొదటి పంట నాటిన తరువాత 5-6 మాసాల తరువాత కోతకు వస్తుంది. తదుపరి ప్రతి రెండున్నర-మూడు నెలల వ్యవధిలో కోతకు వస్తుంది. కోతల సంఖ్య భూమి సారా న్ని బట్టి, నీటి లభ్యత యాజమాన్య పద్ధతులపై ఆధారపడి ఉంటుంది.

సాధారణంగా వర్షాధారంగా మూడు కోతలు, నీటి పారుదల యాజమాన్యం బాగా ఉంటే 4-6 కోతలు కూడా తీసుకునే అవకాశం ఉన్నది. ఒకసారి నాటిన పైరు నుంచి 4-5 సంవత్సరాల వరకు పంట తీసుకోవచ్చు. మొక్కలను నేల నుంచి 10-15 సెం.మీ. వదిలి కోయాలి. పంటను కోసిన ప్రతిసారి ఎండు ఆకుల ను తీసివేయాలి. దీనివల్ల దుబ్బులు బాగా చిగురించి పెరుగుదల సంతృప్తికరంగా ఉంటుంది. సుగంధ తైలము దిగుబడి రెండో సంవత్సరము నుంచి క్రమంగా పెరుగుతుం ది. మూడవ, నాలుగో సంవత్సరములో అధిక దిగుబడి ఉంటుంది. తర్వాత క్రమంగా తగ్గుతుంది. సుగంధ తైలములో 'సిట్రాల్' అనే ముఖ్యమైన పదార్థం కూడ మొక్క వయసుతో పెరుగుతుంది. సంవత్సరానికి 10-12 టన్నుల గడ్డి లభిస్తుంది.

## తైలం తీసే పద్ధతి

నిమ్మగడ్డి ఆకుల నుంచి స్వేదన ప్రక్రియ (స్టీవ్ డిస్టిలేషన్ పద్ధతి) ద్వారా నూనెను తీస్తారు. గడ్డిని కోయగానే లేదా కొద్దిగా గడ్డి వాడిపోయే వరకు ఉంచి గాని నూనె తీయ డానికి ఉపయోగించవచ్చు. కోసిన తరువాత 48 గంటలు నీడలో ఆరబెట్టినప్పుడు ఎక్కువ తైలం వచ్చినట్లు పరిశోధనలో వెల్లడైంది. ఆకులను చిన్న ముక్కలుగా చేసినచో తైలం దిగుబడి అధికమైనట్లు తెలిసింది. ఈ నూనె తీసే యంత్రం డిస్టిలేషన్ ట్యాంక్, స్టీవ్ బాయిలర్, కండెన్సర్, సపరేటర్ అనే భాగాలను కలిగి ఉంటుం ది. కోసిన ఆకులను డిస్టిలేషన్ ట్యాంక్‌లోకి నింపి మూత మూసి నీటి ఆవిరిని ఒత్తిడితో పంపాలి. నూనె ఆవిరి, నీటి ఆవిరి కండెన్సర్‌లో ద్రవ రూపం చెంది సెపరేటర్‌లోకి చేరుతాయి. నీటిపై తేలియాడే నూనె సెపరేటర్ లో వేరు కాబడి అటు తరువాత దానిలో నీటి బిందువులు లేకుం డా ఫిల్టర్ చేసి రంగు గాజు లేక అల్యూమినియం పాత్రల్లో భద్రపరుచాలి.



ప్రస్తుత వాతావరణానికి అను కూలంగా ఉన్న రకాలు క్రిష్ణ, కావేరి, సుగంధి, ప్రగతి.

## చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



చిరంజీవి 'భోళా శంకర్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రాన్ని మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నారు. తమన్నా కథానాయిక. కీర్తి సురేష్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.



**31**

మహేష్‌బాబు–త్రివిక్రమ్ చిత్ర టీజర్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణ జన్మదినమైన మే 31న విడుదల చేయబోతున్నట్లు సమాచారం.



### ఏ సినిమా అయినా భారతీయ చిత్రంగా భావిస్తాను...

ఐశ్వర్య రాయ్‌కి ఓ ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె చెప్పిన సమాధానం అందరినీ ఆకట్టుకుంది. 'ఇటీవల కాలంలో సౌత్ ఇండస్ట్రీ బాలీవుడ్ కంటే బాగా పాపులర్ అవుతోందని కొందరు అనుకుంటున్నారు.. దీనిని మీరు అంగీకరిస్తారా?' అన్న ప్రశ్నకు ఐశ్వర్య సమాధానం చెబుతూ "నేనెప్పుడూ దక్షిణాది, ఉత్తరాది అని విడిగా చూడలేదు. ఏ సినిమా అయినా అది భారతీయ చిత్రంగా భావిస్తాను. ఒకదానిపై మరొకటి ఆధిపత్యం చలాయిస్తుందనే అభిప్రాయాన్ని నేను అంగీకరించను. ఒకచోట అవకాశాలు రాకపోతే మరొక చోట వాటి కోసం ప్రయత్నించవచ్చు. అక్కడ కూడా రాకపోతే మరొక ఇండస్ట్రీలోకి వెళ్లొచ్చు. కళకు, కళాకారులకు ఎక్కడైనా గౌరవం ఉంటుంది. పని చేసే ప్రతి సినిమా నుంచి ఏదో ఒక విషయాన్ని నేర్చుకోవచ్చు. నాకు దక్షిణాదిలోనూ పెద్ద దర్శకులతో పనిచేసే అవకాశం వచ్చింది. మణిరత్నం, శంకర్.. ఇలా అగ్ర దర్శకుల సినిమాల్లో నటించాను. సినిమా పరిశ్రమ చాలా గొప్పది. ఏ సినిమా విజయం సాధించినా.. అది భారత చిత్ర విజయంగానే పరిగణిస్తాను" అని చెప్పారు. దీనిపై నెటిజన్లు ఐశ్వర్యను ప్రశంసిస్తున్నారు.




### అట్టహాసంగా ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ వేడుక.. ఉత్తమ నటిగా ఆలియా భట్

68వ 'ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ 2023' వేడుక గురువారం రాత్రి ముంబైలో అట్టహాసంగా జరిగింది. జియో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు బాలీవుడ్ తారలు హాజరై సందడి చేశారు. బాలీవుడ్ స్టార్స్ సల్మాన్‌ఖాన్, మనీశ్ పాల్ హెూస్టులుగా వ్యవహరించారు. ఈ ఏడాది 'గంగూబాయి కఠియావాడి', 'బాదాయ్ దో' చిత్రాలకు అవార్డులు వరించాయి. ఈ ఏడాది ఈ రెండు చిత్రాలకే ఎక్కువ అవార్డులు వరించాయి. ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు సహా ఏకంగా 9 విభాగాల్లో 'గంగూబాయి కఠియావాడి' చిత్రం అవార్డులను సొంతం చేసుకోగా.. ఉత్తమ నటుడు సహా ఆరు కేటగిరీల్లో 'బాదాయ్ దో' సినిమా అవార్డులు గెలుచుకుంది.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



### రెజ్లర్ల ధర్నా కలిచి వేస్తోంది: నీరజ్ చోప్రా

భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని టాప్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. మహిళా అథ్లెట్లతో బ్రిజ్ భూషణ్ ప్రవర్తన సరిగా లేదని రెజ్లర్లు ఆరోపిస్తున్నారు. అయితే రెండోసారి ధర్నా చేపట్టడం పట్ల విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఒలింపిక్ మెడల్ విజేత నీరజ్ చోప్రా ఈ ఘటనపై స్పందించారు. రెజ్లర్ల సమస్య పరిష్కారం కోసం అధికారులు త్వరగా నిర్ణయం తీసుకోవాలని నీరజ్ కోరారు.

**ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు**

| | |
|---|---|
| కోల్‌కతా x గుజరాత్ | ఢిల్లీ x హైదరాబాద్ |
| కోల్‌కతా – మ.3.30 | ఢిల్లీ– రా.7.30 |

# బీసీసీఐ స్పెషల్ కాంట్రాక్ట్ లిస్టులో అంజలి, మేఘనలకు చోటు



భారత మహిళల క్రికెట్ జట్టులో నిలకడగా రాణిస్తోన్న తెలుగమ్మాయిలకు బంపరాఫర్ దక్కింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళా క్రికెటర్లు సబ్బినేని మేఘన, అంజలి శర్వాణీలకు మొదటిసారిగా బీసీసీఐ స్పెషల్ కాంట్రాక్ట్ లభించింది. తాజాగా బోర్డు ప్రకటించిన లిస్టులో మేఘన, అంజలి గ్రేడ్ 'సి' కాంట్రాక్టు లిస్టులో చోటు దక్కించుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన 25 ఏళ్ల అంజలి లెఫ్టార్మ్ మీడియం పేసర్‌గా టీమిండియాలోకి అడుగుపెట్టింది. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌తో అరంగేట్రం చేసిందామె. ఇప్పటివరకు 6 టీ20ల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె 3 వికెట్లు తీసింది. ఇక మహిళల ప్రీమియర్‌లోనూ యూపీ వారియర్జ్ తరఫున ఆడి ఆకట్టుకుంది. అలాగే స్పెషలిస్ట్ బ్యాటర్‌గా టీమిండియాలోకి అడుగుపెట్టిన సబ్బినేని మేఘన ఇప్పటివరకు 3 వన్డేలు, 17 టీ20లు ఆడింది. అలాగే వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యం వహించింది. మూడు గ్రేడ్‌లలో కలిపి మొత్తం 17 మందితో బీసీసీఐ వార్షిక కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించింది. మే 2021 తర్వాత మహిళా క్రికెటర్లకు కాంట్రాక్ట్‌లు ప్రకటించడం ఇదే తొలిసారి. గ్రేడ్ ఎ లిస్టులో కెప్టెన్ హర్మన్ ప్రీత్‌కౌర్, స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన ఉండగా, కొత్తగా స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు చోటు దక్కింది. లభించింది. రిటైర్ అయిన మిథాలీరాజ్, జులన్ గోస్వామీలతో పాటు పూనమ్ యాదవ్‌ను ఈ జాబితా నుంచి తప్పించింది బీసీసీఐ. బి గ్రేడ్ జాబితాను కూడా 10 మంది నుంచి కేవలం ఐదుగురికే కుదించారు. ప్రస్తుతం బి గ్రేడ్‌లో రేణుకా ఠాకూర్, జెమీమా రోడ్రిగ్స్, షఫాలీ వర్మ, రిచా ఘోష్, రాజేశ్వరి గైక్వాడ్ మాత్రమే ఉన్నారు.